ఈనాటి
# తెలుగోడు
PRGI-NO-APTEL/25/A2739
EENAATI TELUGODU.. Telugu Daily
https://www.eenaatitelugodu.com




సంపుటి-1 | సంచిక - 13 | శనివారం 11, అక్టోబర్ 2025 | పేజీలు - 10 | వెల - రూ.. 5
Published From - Vijayawada, Srikakulam, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Nellore, chittoor, Tirupati

## మరియా కొరీనాకు నోబెల్ శాంతి



### ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాటానికి పురస్కారం
### అమెరికా అధ్యక్షుడు ట్రంప్ శాంతి ఆశలు గల్లంతు

**స్వీడన్, అక్టోబర్ 10 :**
ఈ ఏడాది ప్రతిష్ఠాత్మక నోబెల్ శాంతి బహుమతి 2025 మరియా కొరీనా మచాడోను వరించింది. ఈ విషయాన్ని నార్వే నోబెల్ కమిటీ శుక్రవారం ప్రకటించింది. వెనెజువెలాకు చెందిన మరియా కొరీనా ప్రజాస్వామ్య హక్కుల కోసం పోరాడినందుకు గానూ ఈ పురస్కారం లభించింది. అయితే, ఈ అత్యున్నత పురస్కారం కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ

మిగతా 2లో

## గాజా శాంతి ప్రణాళికకు ఇజ్రాయిల్ ఓకే

### ఇజ్రాయిల్ పార్లమెంట్‌లో ప్రసంగానికి ట్రంప్‌కు ఆహ్వానం..



**న్యూ ఢిల్లీ, అక్టోబర్ 10 :**
గాజా శాంతి ప్రణాళికను ఇజ్రాయిల్ కేబినెట్ శుక్రవారం తెల్లవారుజామున ఆమోదించింది. ఇది మధ్యప్రాచ్యాన్ని అస్థిరపరిచిన రెండేళ్ల వినాశకరమైన యుద్ధాన్ని ముగించే దిశగా కీలకమైన అడుగుగా భావించాలి. బందీలను విడుదల చేసే ఒప్పందం మేరకు క్యాబినెట్ ఆమోదించిందని ప్రధాని నెతన్యాహూ కార్యాలయం నుండి విడుదలైన సంక్షిప్త ప్రకటన తెలిపింది. అయితే ఈ

మిగతా 2లో

## మనం జీవిస్తున్న ఈ సమాజం
# రుణం తీర్చుకుందాం

- నందగోకులం కొత్త అనుభవం
- లైఫ్‌స్కూల్‌కు సిఎం శ్రీకారం
- ఆకట్టుకున్న సేవ్ ద బుల్ నినాదం
- విశ్వసముద్ర బయో ఎనర్జీ ఇథనాల్ ప్లాంట్ ప్రారంభం..
- పేదవిద్యార్థులను తీర్చిదిద్దుతున్న తీరు మహా అద్భుతం
- నెల్లూరు పర్యటనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



**నెల్లూరు, అక్టోబర్ 10 :**
సమాజం వల్ల పైకి వచ్చిన ప్రతి ఒక్కరూ సమాజానికి తిరిగి ఇవ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు. సమాజం రుణం తీర్చుకోవాలని అన్నారు. నెల్లూరు జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ నేపథ్యంలో నందగోకులం లైఫ్ స్కూల్‌కు చంద్రబాబు శ్రీకారం చుట్టారు. అనంతరం విశ్వసముద్ర బయో ఎనర్జీ ఇథనాల్ ప్లాంట్‌ను సందర్శించారు. అలాగే.. విశ్వసముద్ర గ్రూప్ ప్రాజెక్ట్‌లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. నందగోకులంలో పశువుల పరిరక్షణ, లైఫ్ స్కూల్, ఇథనాల్ ప్లాంట్‌ను ప్రారంభించడం తనకు కొత్త ఎక్స్‌పీరియన్స్ అని చంద్రబాబు తెలిపారు. బొగ్గు, నీరు, సోలార్, గాలితో విద్యుత్ ఉత్పత్తి కాగా.. ప్రస్తుతం ఎద్దులతో విద్యుత్ ఉత్పత్తి చేయడం ఇదే తొలిసారి అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 2047 నాటికి ప్రపంచ దేశాల్లో భారత్ ప్రథమ స్థానంలో ఉంటుందన్న సీఎం.. అందులో ఏపీ నెంబర్ వన్‌గా ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడుల అంశాన్నీ సీఎం ప్రస్తావించారు. విశ్వసముద్ర ప్రాజెక్టులను ప్రారంభించడం సంతోషంగా ఉంది. వినూత్న ప్రయోగాలతో మూడు ప్రాజెక్టులను నెలకొల్పారు. మన రాష్ట్రంలో ఒంగోలు జాతి ఎద్దులు కనుమరుగయ్యాయి. కానీ, బ్రెజిల్‌లో ఒంగోలు జాతి బ్రీడ్‌ను ప్రపంచానికి అందించే పరిస్థితికొచ్చారు. 'నందగోకులం

మిగతా 3లో

## కమ్మ వారైతే మంచోళ్లా
# రెడ్లయితే దొంగలా

- రాజకీయాల కోసం బురదజల్లడమేనా
- ఆఫ్రికాలో లిక్కర్ ఫ్యాక్టరీలు నడిపే వారందరూ రెడ్లే అని రాస్తున్నారు..
- తప్పుచేసేవారైతే మీ పార్టీలో రెడ్లను ఎందుకు ఉంచుకున్నారు.. పేర్ని నాని..



**అమరావతి, అక్టోబర్ 10 :**
మీ రాజకీయాల కోసం ఎంతటి విషమైనా చల్లడమేనా?, ఆఫ్రికాలో లిక్కర్ ఫ్యాక్టరీ నడిపేవాళ్లంతా రెడ్లే అని రాస్తున్నారు. రెడ్లయితే దొంగలు... కమ్మవారైతే మంచోళ్లా?, తప్పుచేసే వారైతే మీ పార్టీలో రెడ్లను ఎందుకు ఉంచుకున్నారు. రెడ్లందరినీ జగన్ వద్దకు ఎందుకు పంపించేయలేదు. అంటూ పేర్ని నాని ఆగ్రహం వ్యక్తం చేసారు. శుక్రవారం ఆయన ప్రెస్ మీట్‌లో మాట్లాడుతూ ప్రస్తుతం ఏపీలో తయారవుతున్న కల్తీ మద్యాన్ని చూసి ఎక్సైజ్శాఖే నివ్వెరపోతుందన్నారు. లైసెన్స్ ఉన్న డిస్టరీలకు పోటీగా ములకలచెరువులో కల్తీ మద్యం తయారవుతోందని పేర్ని నాని పేర్కొన్నారు.' ధనదాహంతో తండ్రీ కొడుకులు ఎన్నో పాపాలు చేస్తున్నారు. మీ రాజకీయాల కోసం ఎంతటి విషమైనా చల్లడమేనా?, పచ్చ పత్రికల్లో చాలా దారుణంగా రాస్తున్నారు. ఆఫ్రికాలో లిక్కర్ ఫ్యాక్టరీ నడిపేవాళ్లంతా రెడ్లే అని రాస్తున్నారు. రెడ్లయితే దొంగలు...కమ్మవారైతే మంచోళ్లా? అని ప్రశ్నించారునెల్లూరు సీసాల్లో కల్తీ మద్యం'ములకలచెరువుకు

మిగతా 2లో

## రూ.1.17 లక్షల కోట్ల పెట్టుబడులకు
# కేబినెట్ ఆమోదం

- విజయనగరంలో పంప్ స్టోరేజ్ ప్రాజెక్టు
- ఓర్వకల్లులో రిలయన్స్ కన్స్యూమర్ ప్రాజెక్టు
- పర్యాటక ప్రాంతాల్లో స్టార్ హెూటళ్లు
- గేమ్ ఛేంజర్‌లా టూరిజం పాలసీ
- వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి



**అమరావతి, అక్టోబర్ 10 :**
మొత్తం రూ.1.17 లక్షల కోట్ల పెట్టుబడులకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన శుక్రవారం మంత్రివర్గ సమావేశం జరిగింది. కేబినెట్ నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వెల్లడించారు. విజయనగరంలో పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుకు, ఓర్వకల్లులో రిలయన్స్ కన్స్యూమర్ ప్రాజెక్టుకు, పర్యాటక ప్రాంతాల్లో స్టార్ హోటళ్ల నిర్మాణ ప్రతిపాదనలను కేబినెట్

మిగతా 2లో

## 15ఏళ్ల సీఎం ప్రస్థానంలో ఎప్పుడూ ఇన్ని పెట్టుబడులు రాలేదు
# ముంబైలా విశాఖ అభివృద్ధి

- వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను గట్టెక్కించాం
- రైల్వేజోన్, గూగుల్ డేటా ప్రాజెక్టులు
- 2028 నాటికి దేశంలోనే ఒక ప్రత్యేక నగరంగా వైజాగ్
- రూరల్, అర్బన్ పంచాయతీల ఏర్పాటుకు నిర్ణయం
- కేబినెట్ భేటీలో మంత్రులతో సిఎం



**అమరావతి, అక్టోబర్ 10 :**
వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకునేందుకు చాలా రకాలుగా ప్రయత్నాలు చేసామని సీఎం చంద్రబాబు తెలిపారు. అందుకే.. దానిని మూతపడకుండా చేయగలిగామని చెప్పారు. ఏపీ కేబినెట్ భేటీలో ఆయన మాట్లాడారు. స్టీల్ ప్లాంట్‌ను నష్టాల నుంచి బయటకు తీసుకుని రాగలిగామని పేర్కొన్నారు. వైజాగ్‌కు రైల్వే జోన్, గూగుల్ డేటా సెంటర్ ప్రాజెక్టులను తీసుకువచ్చామని పేర్కొన్నారు. 2028 నాటికి వైజాగ్ దేశంలో ఒక ప్రత్యేక సిటీగా ఉండబోతుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. ఐటీ రంగంలో లక్షలాది ఉద్యోగాలు రాబోతున్నాయని పేర్కొన్నారు. వెస్ట్‌లో ముంబై తరహాలో ఈస్ట్‌లో విశాఖ అభివృద్ధి చెందబోతుందన్నారు. ఇవన్నీ ప్రజల్లోకి తీసుకువెళ్లాలని మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారు. ఆర్సెలార్ మిత్తల్ ప్లాంట్‌కు త్వరలో శంకుస్థాపన చేయబోతున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటించారు. విశాఖను ముంబై లాగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. పంచాయితీ రాజ్‌లో పంచాయతీలు రేషనలైజేషన్ చేసి రూరల్, అర్బన్ పంచాయితీలుగా చేయాలని తెలిపారు.

మిగతా 2లో

## శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యం



2లో

### సంఘ విద్రోహ కార్యక్రమాలను నిర్మూలిద్దాం..

శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్. సతీష్

# మనం జీవిస్తున్న ఈ సమాజం రుణం తీర్చుకుందాం

(మొదటి పేజి (తరువాయి)

-సేవ్ ది బుల్' కార్యక్రమం చాలా విశిష్టమైనది. పేద విద్యార్థులను తీసుకొచ్చి నందగోకులం-లైఫ్ స్కూల్‌లో శిక్షణ ఇస్తున్నారు. సాధారణ విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దుతున్నారు. సమాజం వల్ల పైకి వచ్చిన ప్రతి ఒక్కరూ సమాజానికి తిరిగి ఇవ్వాలని సీఎం అన్నారు. 15,000 టన్నుల ధాన్యం నూకలతో ఇథనాలు తయారు చేస్తున్నారని పేర్కొన్నారు. దీని ద్వారా రైతులకి ఆదాయం పెరుగుతుందని హర్షం వ్యక్తం చేశారు. ప్రకృతి పరిరక్షణకి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన సంస్కరణలని అంది పుచ్చుకున్నారని చెప్పారు. ఎద్దులతో విద్యుత్తు ఉత్పత్తి చేయడం ఎక్కడా లేదని చెప్పారు. పవర్ ఆఫ్ బుల్స్ చాటుతూ.. 5 యూనిట్లు విద్యుత్తు ఉత్పత్తి చేస్తున్నారని చంద్రబాబు వివరించారు. నందగోకులం సేవ్ ది బుల్ అనే నినాదం ఎంతో విశిష్టమైందని చంద్రబాబు గుర్తు చేశారు. నందగోకులం లైఫ్ స్కూల్లో పేద పిల్లలకి చదువులు చెబుతున్నారని చెప్పారు. సామాన్య పిల్లలని అనితరసాధ్య వ్యక్తులుగా తీర్చిదిద్దే ప్రయత్నం చేయడం గొప్ప విషయమని కొనియాడారు. సమాజం వల్ల పైకొచ్చిన వారు సమాజానికి డబ్బు ఇవ్వడం కాదు. పిల్లలకి అన్ని సదుపాయాలు కల్పించి, బెస్ట్ సిటిజన్స్‌లా తయారు చేయాలని ఆయన సూచించారు. చింతా శశిధర్ ఫౌండేషన్ ది బెస్ట్ స్కూల్ నడుపుతుందని చంద్రబాబు పేర్కొన్నారు. దగదర్తిలో ఎయిర్ పోర్టు, కృష్ణపట్నంకి సీ పోర్టు, నేషనల్ హైవే, రైల్వే కనెక్టవిటీలు వస్తాయని స్పష్టం చేశారు. 2047లో ప్రపంచంలోనే మనదేశం ఒక శక్తిగా ఎదగబోతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అందులో మన ఏపీ మరింత శక్తిగా ఎదుగుతుందని వివరించారు. విశాఖలో రూ.87వేల కోట్లతో ఆర్టిఫిషియల్ సెంటర్ రాబోతుందని చెప్పారు. పేదలని అన్ని విధాలా బయటకి తీసుకువచ్చే బాధ్యత అందరూ తీసుకోవాలని సీఎం చంద్రబాబు వెల్లడించారు



# కమ్మవారైతే మంచోళ్లు, రెడ్లయితే దొంగలా..!

(మొదటి పేజి (తరువాయి)

ముందు అమలాపురంలో కల్తీ మద్యం పట్టుబడింది. అనకాపల్లి జిల్లా పరవాడ జిల్లాలోనూ కల్తీ మద్యం పట్టుబడింది. ప్రస్తుతం ప్రాచుర్యంలో ఉన్న బ్రాండ్ల నింపుతున్నారు. ఏలూరు, రేపల్లె, అమలాపురంలో పట్టుబడినవన్నీ ఫ్రాంచైజీలే. ఈ ప్రాంచైజీల తీగలాగితే ములకలచెరువులో డొంక కదిలింది. ములకలచెరువు నుంచి ఇబ్రహీంపట్నానికి కల్తీ మద్యం పాకింది. వాటాల కోసం వచ్చిన తేడాలతో టిడిపి నేతల కుమ్ములాటలో నకిలీమద్యం పట్టుబడిందన్నారు. నకిలీ మద్యం పట్టుబడిన చోట ఆ జిల్లాల మంత్రులు ఎందుకు నోరు మెదపడం లేదు?, కల్తీ మద్యం పట్టుబడితే సారా మంత్రి కిక్కురుమనడం లేదు. మాట్లాడితే ట్విట్టర్లో పోస్టులు పెట్టే లోకేష్ ఎందుకు ట్వీట్లు పెట్టడం లేదు? అని పేర్ని నాని నిలదీశారు. పదే పదే మైకుల ముందువు వచ్చే ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా కుయ్ కుయ్ అనడం లేదు. అందరూ తేలుకుట్టిన దొంగల్లా వ్యవహరిస్తున్నారు. పట్టుబడిన కల్తీ మద్యం కేసులను నీరుగార్చేందుకు ప్రయత్నిస్తున్నారు. సోషల్ మీడియా కేసులో అరెస్టైన వైసిపి వాళ్ల ఫోన్లను లాక్కుంటారు. విచారణ చేయాలని ఫోన్లు స్వాధీనం చేసుకుంటారు. కల్తీమద్యం కేసులో ఎవరి వద్దైనా ఫోన్లు తీసుకున్నారా?, రేపల్లె, అమలాపురంలో కల్తీ మద్యంతో పట్టుబడిన వాళ్ల ఫోన్లు తీసుకున్నారా?, ఈ కల్తీ మద్యం వెనుక ఉన్న బాస్ ఎవరో తెలుసుకున్నారా?, లోతైన విచారణ చేయరా?, ఆఫ్రికాలో పెద్దిరెడ్డికి ఫ్యాక్టరీలున్నాయని మన సారా మంత్రి మట్లాడుతున్నాడు. మీ రాజకీయాల కోసం ఎంతటి విషమైనా చల్లడమేనా?, టిడిపి నేతలు చాలా నీచంగా మాట్లాడుతున్నారు. అసలు టిడిపి ఒక పార్టీయేనా?, ఆఫ్రికాలో సారా వ్యావారం చేయిస్తున్న జగన్ రెడ్డి అని రాస్తున్నారు. అసలు సిగ్గుందా మీకు? అని ఆగ్రహం వ్యక్తం చేసారు. జయహో బిసి సభలో జయచంద్రారెడ్డిని పార్టీలో చేర్చుకున్నారు. దొంగ లిక్కర్ కంపెనీలు నడిపే వారంతా చంద్రబాబు చుట్టూనే, పేరుకి బిసి సభ. చేర్చుకున్నది మాత్రం రెడ్డిని. ఆఫ్రికాలో తనకు లిక్కర్ ఫ్యాక్టరీలున్నాయని ఎన్నికల అఫిడవిట్ లో జయచంద్రారెడ్డి పేర్కొన్నాడు. ఆఫ్రికాలో నాలుగు లిక్కర్ ఫ్యాక్టరీలున్నాయని చెప్పాడు. ఎన్నికల్లో బిఫారం ఇచ్చినపుడు చంద్రబాబుకి తెలియదా?, చంద్రబాబుతో కాపురం చేసి జగన్‌కు డబ్బులు పంపించారని మాట్లాడుతున్నారు.. సిగ్గనిపించడం లేదా?, దొంగ లిక్కర్ కంపెనీలు నడిపే దొంగలంతా చంద్రబాబు చుట్టూనే ఉన్నాన్న విషయాన్ని టీడీపీ వాళ్లు గ్రహించాలని అన్నారు. కట్టా సురేంద్ర నాయుడుకి 2002లో ఓ మర్డర్ కేసులో యావజ్జీవ శిక్ష పడింది. కట్టా సురేంద్ర వర్సెస్ స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కేసులో హైకోర్టుకు వెళ్లాడు. హైకోర్టు కూడా కట్టా సురేంద్ర నాయుడిని నేరం చేశావని చెప్పింది, కట్టా సురేంద్ర నాయుడికి క్షమాభిక్ష పెట్టి బయటికి తెచ్చింది చంద్రబాబు కాదా?, కట్టా సురేంద్ర నాయుడికి క్లీన్ చిట్ ఇచ్చింది చంద్రబాబు కాదా?, మీకు పార్టనర్ కాకపోతే ఓ మర్డర్ కేసులో నిందితుడు క్షమాభిక్షతో ఎలా బయటికి వచ్చాడు. ఇది కూడా చంద్రబాబుతో జగనే చేయించారా?, చంద్రబాబు మీకు శంకర్ యాదవ్ గుర్తున్నాడా?, మీకు గుర్తులేకపోయినా చిత్తూరు జిల్లా టిడిపి నాయకులకు గుర్తుంటాడు. శంకర్ యాదవ్ ను కాదని మా కోవర్ట్ అని చెప్పే జయచంద్రారెడ్డికి టిక్కెట్ ఎలా ఇచ్చారు?, ఎంత తీసుకుని జయచంద్రారెడ్డికి టిక్కెట్ ఇచ్చారు. ఈరోజు మీరు దొరికిపోయారు కాబట్టి మా పై నిందలు వేస్తారా? మా కోవర్టులను చేర్చుకుని



ఎందుకు మీరు టిక్కెట్లిచ్చారు. మా కోవర్ట్ ను చేర్చుకుని నూజివీడు టిక్కెట్ ఎందుకిచ్చారు?, మా కోవర్ట్ ను ఎందుకు మంత్రిని చేశారు. మా కోవర్టు్ను చేర్చుకుని ఎందుకు మచిలీపట్నం ఎంపీ టిక్కెట్ ఇచ్చారు. మా కోవర్టులను బయటికి పంపించరా. మీ దగ్గరే ఉంచుకుంటారా?, బయటపడేవరకూ మా కోవర్టులను మీ వద్దే ఉంచుకుంటారా?, చంద్రబాబు పాపాలను ప్రజలు లెక్కబెడుతున్నారు. కచ్చితంగా ప్రజలే చంద్రబాబుకు బుద్ధి చెబుతారు' అని పేర్ని నాని ఘాటుగా హెచ్చరించారు.

# అక్రమాలు బైట పడతాయనే భయం

## అందుకే అసెంబ్లీకి ముఖం చాటేస్తున్న జగన్.. ఘాటు విమర్శలు చేసిన ఎంపీ సిఎం రమేష్

**అనకాపల్లి, అక్టోబర్ 10 :**

అక్రమాలు, అవినీతి బయటపడతాయనే భయంతో ఏపీ అసెంబ్లీకి జగన్ రావడం లేదని వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై అనకాపల్లి ఎంపీ రమేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ తీరుపై విమర్శలు గుప్పించారు. అనకాపల్లిలో ఎంపీ రమేశ్ శుక్రవారం మీడియాతో మాట్లాడారు. ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు కుర్చీలో ఉన్నప్పుడు జగన్ అసెంబ్లీకి వెళ్తే.. తాను సెల్యూట్ కొడతానని స్పష్టం చేశారు. ఇటీవల పులివెందులలో జరిగిన జడ్పీటీసీ ఎన్నికల ఫలితాలు చూస్తే జగన్‌కి ప్రజా మద్దతు ఎలా ఉందో తెలుస్తోందని విమర్శించారు. గతంలో తమిళనాడులో ఒక్కరే గెలిచిన కరుణానిధి కూడా అసెంబ్లీకి వెళ్లారని గుర్తుచేశారు. గురువారం జగన్‌కి వచ్చిన జనం.. ఒక ఎమ్మెల్యే రోడ్ షో చేసిన కూడా వస్తారని ఎద్దేవా చేశారు. పీపీపీ విధానంలో ఏపీలోని 17 కాలేజీలను నిర్మిస్తే, తన అవినీతి బయటపడుతోందని జగన్ భయపడుతున్నారని విమర్శించారు. అధికారంలో ఉండి జగన్ రాష్ట్రాన్ని ఎంత సర్వనాశనం చేశారో.. ప్రతిపక్షంలో ఉండి కూడా అలాగే వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. మెడికల్ కళాశాలల పీపీపీ విధానంపై జగన్‌కి కనీస అవగాహన లేదని ఎంపీ రమేశ్ ఆక్షేపించారు. దేశంలో గుజరాత్, యూపీ రాష్ట్రాల్లో పీపీపీ విధానంలో వైద్య కళాశాలలు ఎలా నిర్వహిస్తున్నారో పరిశీలించి జగన్ మాట్లాడాలని హితవు పలికారు. డబుల్ ఇంజిన్ సర్కారుతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుంటే.. జగన్ అండ్ కో అడ్డుకోవాలని చూస్తున్నారని ఫైర్ అయ్యారు. ఏపీకి పరిశ్రమలు రాకుండా పారిశ్రామికవేత్తలకు మెయిల్ పంపించి జగన్ అండ్ కో బెదిరిస్తున్నారని ఆరోపించారు. జగన్ ఎన్ని నాటకాలు ఆడినా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవం, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కార్యదీక్షతతో ఏపీని అభివృద్ధి చేసి తీరుతామని ఉద్ఘాటించారు. జగన్‌కి ధైర్యం ఉంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని.. దేనికైనా సమాధానం చెప్పడానికి కూటమి పార్టీల నాయకులు సిద్ధంగా ఉన్నారని, చర్చకు రావాలని ఎంపీ రమేశ్ సవాల్ విసిరారు. ఒక్కసారైనా అసెంబ్లీకి వెళ్తే జగన్‌కు సెల్యూట్ చేస్తా అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమం చూడలేక వైఎస్ జగన్ భయంకర వాతావరణ సృష్టిస్తున్నారని మండిపడ్డారు.. పులివెందులలో జడ్పీటీసీ ఎన్నికల్లో డిపాజిట్లు పోయినా ఇంకా జగన్ మారలేదన్నారు.. రాష్ట్రంలోని మెడికల్ కాలేజీలపై జగన్ అనవసర రాద్ధాంతం చేస్తున్నారన్న ఆయన.. గుజరాత్‌లో విజయవంతంగా నడుస్తున్న పిపిపి విధానాన్ని కూటమి ప్రభుత్వం ఇక్కడ అమలు చేస్తుంద న్నారు.. 50 సంవత్సరాల రాజకీయ జీవితం ఉన్న అయ్యన్న పాత్రుడు గురించి జగన్ ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.. స్పీకర్ అయ్యన్నపాత్రుని ఎదుర్కొనే ధైర్యం ఉంటే జగన్ ఒకసారైనా అసెంబ్లీకి వెళ్లాలని సూచించారు.. నీ కోసం ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేయాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడిని కోరతానని తెలిపారు. వైఎస్ జగన్ అసెంబ్లీకి వెళ్తే



తన ప్రభుత్వంలో చేసిన అక్రమాలు బయట పడతాయన్న భయం ఉందని దుయ్యబట్టారు.. అసెంబ్లీని ఫేస్ చేయలేని ప్రతిపక్ష నాయకుడు జగన్ అని సెటైర్లు వేశారు..

# శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యం

## గుట్కా, మట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్ లాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై దృష్టి పెట్టాలి

## గాండ్లపెంట, నల్లచెరువు పోలీస్ స్టేషన్ల వార్షిక తనిఖీలో ఎస్పీ ఎస్.సతీష్

**కదిరి, అక్టోబర్ 10 :**

శాంతిభద్రతలే లక్ష్యంగా పోలీసులు విధులు నిర్వహించాలని శ్రీ సత్యసాయిజిల్లా ఎస్పీ ఎస్ సతీష్ పేర్కొన్నారు. శుక్రవారం కదిరి డివిజన్ పరిధిలోని గాండ్లపెంట, నల్లచెరువు పోలీస్ స్టేషన్లలో ఎస్పీ వార్షిక తనిఖీలు నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌లు, వాటి పరిసరాలు, లాకప్‌గది, రిసెప్షన్ కౌంటర్లను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నిర్వహణ, లాంగ్ పెండింగ్ కేసులు, రికార్డుల నిర్వహణె లోతుగా పరిశీలించారు. విధుల్లో భాగంగా పోలీసులు మెయింటైన్ చేసే ప్రతి రికార్డును తనిఖీ చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ల పరిధిలో వున్న గ్రామాల గురించి ఆరా తీశారు. ఏవాఐనా సమస్యాత్మక గ్రామాలుంటే వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి నిరంతరం పర్యవేక్షిస్తుండాలన్నారు. ఫ్యాక్షన్ గ్రామాల్లో ప్రత్యేక నిఆగా వుంచాలన్నారు. శాంతి భద్రతలు, మహిళా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యనివ్వాలన్నారు. అక్రమ మద్యం, ఇసుక అక్రమ రవాణా, మట్కా, గుట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్, తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు రాజీపడకుండా విధులు నిర్వహించాలన్నారు. మహిళా పోలీసులు గ్రామాల్లో సందర్శించి అక్కడి సమస్యలపై ఆరా తీయాలన్నారు. మొబైల్ ఫోన్ వున్న ప్రతి యువతి, ప్రతి మహిళకు శక్తి యాప్‌పై అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహాల వల్ల ఎదురయ్యే సమస్యల గురించి ప్రత్యేకంగా మహిళల్లో అవగాహన పెంచాలన్నారు. ముఖ్యంగా చాలా మంది సైబర్ మోసాలకు గురవుతున్నారన్నారు. చాలామంది అప్పనంగా డబ్బు వస్తుందన్న ఆశతోనే, మోసగాళ్లు భయపెడితే భయపడిపోయి ఏదో ఓ విధంగా మోసపోతున్నారన్నారు. అభివృద్ధి చెందిన టెక్నాలజీతో అందుబాటులో వున్న మొబైల్స్ కారణంగా మోసాలకు గురవుతున్నారన్నారు. ప్రతి గ్రామంలో కూడా సైబర్ మోసాల ఎలా జరుగుతాయి, ఎలా స్పందించాలి అనే అంశాలపై అవగాహన పెంచాలన్నారు. అదేవిధంగా సెల్ ఫోన్‌ల కారణంగా యువత





పెడదారిన పడుతున్నారని వారితో కూడా కలసి మంచి మార్గంలో ముందుకెళ్లేలా తెలపాలన్నారు. చైన్ స్నాచింగ్‌పై కూడా మహిళల్లో అవగాహన పెంచాలన్నారు. పోక్సోకేసులు, నూతన చట్టాలపై అవగాహన పెంచాలన్నారు. రౌడీషీటర్లు, నేరస్తుల కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. విధి నిర్వహణలో అవినీతికి తావివ్వకుండా అంకిత భావంతో విధులు నిర్వహించాలన్నారు. అనంతరం పోలీస్ సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి ఏవైనా సమస్యలు ఎదురైతే తనతో నేరుగా కలసి తెలియజేసి పరిష్కారం పొందవచ్చని సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్పీతో పాటు కదిరి డిఎస్పీ శివన్నారాయణ స్వామి, రూరల్ సీఐ నాగేంద్ర, ఎస్సై మగ్బూల్, ఏఎస్ఐ వెంకటరాముడు, సిబ్బంది ఉన్నారు.

# మరియా కోరీనాకు నోబెల్ శాంతి

(మొదటి పేజి (తరువాయి)

ఫలితం దక్కలేదు. ఈ ఏడాది మొత్తం 338 మంది ఈ శాంతి పురస్కారానికి నామినేట్ అవ్వగా.. అకాడమీ సభ్యులు మరియా వైపు మొగ్గుచూపారు. వెనెజువెలా ప్రజల హక్కుల కోసం అవిశ్రాంత పోరాటం చేసినందుకు గాను మచాడోకు ఈ పురస్కారం ఇస్తున్నట్లు నోబెల్ కమిటీ వెల్లడించింది. నియంతృత్వం నుంచి ప్రజాస్వామ్య సాధన కోసం శాంతి మార్గంలో ఆమె విశేష కృషి చేశారని తెలిపింది. ఈ క్రమంలో మచాడో ఎన్నో బెదిరింపులు ఎదుర్కొన్నారని.. గత ఏడాది కాలంగా అజ్ఞాతంలో జీవించాల్సి వచ్చిందని పేర్కొంది. ఆమె వెనెజువెలా పార్లమెంట్ సభ్యురాలిగా, దేశ విపక్ష నేతగా పనిచేశారు. వెనెజువెలా సైనికీకరణను తీవ్రంగా వ్యతిరేకించిన ఆమె.. శాంతియుత మార్గంలో ప్రజాస్వామ్యం కోసం కృషిచేసి ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారని నోబెల్ కమిటీ వెల్లడించింది. నోబెల్ శాంతి బహుమతిని 1901 నుంచి 105 సార్లు ప్రకటించారు. ఇందులో 111 మంది వ్యక్తులు, 31 సంస్థలు ఇప్పటివరకు ఈ పురస్కారాన్ని అందుకున్నాయి. ఈ అవార్డు అందుకున్న అతిపిన్న వయస్కురాలిగా పాకిస్థాన్‌కు చెందిన హక్కుల కార్యకర్త మలాలా యూసఫ్‌జాయ్ నిలువగా.. జోసెఫ్ రాట్‌బ్లాట్ 86 ఏళ్ల వయసులో దీనిని అందుకున్నారు. ఈ క్రమంలో ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతి వెనెజులా ప్రతిపక్ష నేత మరియా కొరినా మచాడోను వరించింది. ఆ దేశ ప్రజల ప్రజాస్వామ్య హక్కుల కోసం చేసిన పోరాటానికి గాను ఆమెను ఈ బహుమతికి ఎంపిక చేశారు. నోబెల్ శాంతి బహుమతికి మరియా కొరినా ఎంపిక కావడంతో.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆ బహుమతిపై పెట్టుకున్న ఆశలు గల్లంతయ్యాయి. నోబెల్ శాంతి బహుమతి అందుకోవాలని ట్రంప్ అధ్యక్ష పీఠంపై ఎక్కిన నాటి నుంచి తహతహలాడిపోతున్నారు. ఆ క్రమంలోనే పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో పీవోకేతోపాటు పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత సైన్యం దాడులు చేపట్టింది. కొన్ని గంటల తర్వాత ఈ దాడులు ఆగిపోయాయి. దీంతో ఈ దాడులు తన ఆదేశాలకు అనుగుణంగానే ఆగిపోయాయంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వివిధ వేదికల మీద నుంచి పలు సందర్భాల్లో ప్రపంచానికి చాటే ప్రయత్నాన్ని చేశారు. కానీ ట్రంప్ చేసిన ఈ తరహా వ్యాఖ్యలను భారత్ నిర్ద్వంద్వంగా తొసిపుచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా గాజా-హమాస్ యుద్ధవిరమణకు ఒత్తిడి తెచ్చారు. అయినా ఆశలు దక్కలేదు.

# గాజా శాంతి ... ఇజ్రాయిల్ ఓకే

(మొదటి పేజి (తరువాయి)

ప్రణాళికలోని ఇతర అంశాలను ప్రస్తావించలేదు. కేబినెట్ ఓటింగ్‌కు కొన్ని గంటల ముందు కూడా ఇజ్రాయిల్ దాడులు కొనసాగాయి. గురువారం ఉత్తర గాజాలో పేలుళ్లు కనిపించాయి. గాజా నగరంలోని ఒక భవనంపై జరిగిన దాడిలో సుమారు ఇద్దరు మరణించగా, 40మందికి పైగా శిథిలాల కింద చిక్కుకున్నారని పాలస్తీనా పౌర రక్షణ శాఖ తెలిపింది. గత 24 గంటల్లో సుమారు 11 మంది పాలస్తీనియన్లు మరణించగా, 49మంది గాయపడి ఆస్పత్రులను చేరుకున్నారని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. గత రెండేళ్లుగా ఇజ్రాయిల్ గాజాపై జరిపిన దాడిలో 67,000 మంది పాలస్తీనియన్లు మరణించారు. సుమారు 1,70,000 మంది గాయపడ్డారని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. మృతుల్లో అత్యధికశాతం మంది మహిళలు, చిన్నారులే పేర్కొంది. ఇకపోతే చరిత్రాత్మక గాజా శాంతి ప్రణాళిక విజయవంతం కావడానికి కృషి చేసినందుకు గాను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పై ఇజ్రాయెల్ ప్రశంసలు కురిపించింది. తమ పార్లమెంట్ కు వచ్చి ప్రసంగించాల్సిందిగా ఇజ్రాయెల్ పార్లమెంట్ స్పీకర్ అమిర్ ఒహన అమెరికా అధ్యక్షుడిని ఆహ్వానిస్తూ లేఖ రాశారు. అందులో ట్రంప్‌ను యూదులకు గొప్ప మిత్రుడిగా అభివర్ణించారు. ట్రంప్‌ను ఆహ్వానిస్తూ.. వైట్‌హౌస్‌కు రాసిన లేఖను అమిర్ ఒహన సోషల్ మీడియాలో పంచుకున్నారు. హమాస్ చెరలో బందీలుగా ఉన్న తమ పౌరులు విడుదలయ్యే విషయంలో ట్రంప్ చూపిన చొరవను అమిర్ ఒహన ప్రశంసించారు. తమ సైనికుల త్యాగం, ప్రధాని నెతన్యాహు సంకల్పం, ఆయనకు ట్రంప్ ఇచ్చిన మనోధైర్యం వల్లే ఈ విజయం సాధించామన్నారు. ట్రంప్ నాయకత్వంలో అమెరికా మిలిటరీ నైతిక విలువల్లోనూ సూపర్ పవర్‌గా నిలిచిందని కొనియాడారు. బలంతో శాంతిని సాధించొచ్చని అమెరికా అధ్యక్షుడు నిరూపించారన్నారు. 2008లో అప్పటి అమెరికా అధ్యక్షుడు జార్జి బుష్ ఇజ్రాయెల్‌లో పర్యటించిన అనంతరం.. అమెరికా అధ్యక్షుడి స్థానంలో ఉన్నవారు తమ దేశానికి వచ్చి, ప్రసంగించడం ఇదే మొదటిసారని పేర్కొన్నారు. ఇరుదేశాల మధ్య ఉన్న బలమైన బంధాలకు ఈ ఆహ్వానం నిదర్శనమన్నారు. ఇజ్రాయెల్-హమాస్ మధ్య సుదీర్ఘ యుద్ధాన్ని నిలిపివేసేందుకు ఇజ్రాయెల్- హమాస్ తాజాగా అంగీకరించాయి. బందీలు, ఖైదీల విడుదలకు సమ్మతించాయి. ఇజ్రాయెల్, హమాస్ ఒప్పందంపై తొలుత ట్రంప్ ప్రకటన చేశారు. యుద్ధం ముగింపు తొలి దశ ప్రణాళికకు ఆ రెండు వర్గాలు అంగీకరించాయని సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. ఈ ఒప్పందం ప్రకారం- హమాస్ చెరలోని బందీలంతా అతి త్వరలో విడుదలవుతారు. గాజా నుంచి ఇజ్రాయెల్ క్రమంగా తన బలగాలను ఉపసంహరించుకుంటుంది. బలమైన, మన్నికైన, శాశ్వత శాంతికి ఈ చర్యలు తొలి అడుగులవుతాయని ట్రంప్ పేర్కొన్నారు. ఒప్పందం విషయాన్ని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ధ్రువీకరించారు. గాజాలో యుద్ధం ముగింపునకు బాటలు పరిచే ఒప్పందానికి తాము సమ్మతి తెలిపామని హమాస్ సైతం స్పష్టం చేసింది.

# ముంబైలా విశాఖ అభివృద్ధి

(మొదటి పేజి (తరువాయి)



తన 15 ఏళ్ల సీఎం ప్రస్థానంలో ఎప్పుడూ ఇన్ని పెట్టుబడులు రాలేదని చంద్రబాబు వివరించారు. ప్రస్తుతం వర్క్ ఫ్రమ్ హోమ్‌లో 4 లక్షల 70 వేల మంది ఆంధ్రాలో పని చేస్తున్నారని తెలిపారు. దీనిని 10 లక్షలకు పెంచాలని అధికారులకు చెప్పినట్లు చంద్రబాబు స్పష్టం చేశారు. మంత్రులు, సెక్రటరీలకు చెప్పినప్పటికీ శాఖను నడిపించాల్సిన బాధ్యత మంత్రులదే అని తెలిపారు. శాఖలో పని చేయకపోతే వారిని పిలిచి మందలించాల్సింది మంత్రులే అని పేర్కొన్నారు. ఎన్నికల్లో పోటీ చేయాల్సింది మంత్రులే కానీ అధికారులు కాదనే విషయం గుర్తు పెట్టుకోవాలని సీఎం చెప్పారు. అనంతరం డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. గూగుల్ డేటా సెంటర్ మనకు రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రానికి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు పెద్ద ఎత్తున రావడంపై పవన్ కల్యాణ్ హర్షం వ్యక్తం చేశారు. ఇదంతా విజినరీ సిఎం చంద్రబాబు వల్లనే సాధ్యం అయ్యిందన్నారు.

# కేబినెట్ ఆమోదం

(మొదటి పేజి (తరువాయి)



ఆమోదించింది. శ్రీశైలం ఆలయాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. పలు సంస్థలకు భూ కేటాయింపులు, సబ్సిడీలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇలా కేబినెట్ కీలక నిర్ణయాలకు అమోదం తెలిపినట్లు మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. శుక్రవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంపై ఆయన మాట్లాడారు. క్యాబినెట్ రాష్ట్ర ఆర్థిక పురోగతికి, ఏఐ అభివృద్ధికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఎస్ఐపీబీ మీటింగ్‌లో చర్చించిన నిర్ణయాలకు కూడా క్యాబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి స్పష్టం చేశారు. గడిచిన 15 నెలల కాలంలో రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల శ్రేయస్సుకు అనేక పాలసీలు ఇచ్చామని కొలుసు పార్థసారథి తెలిపారు. వివిధ పాలసీలకు అనుగుణంగా ప్రోత్సాహకాలు ఇచ్చి రూ.1.17లక్షల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలిపినట్లు చెప్పారు. సుమారు 70 వేల ఉద్యోగాలు వచ్చేలా క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. అలాగే టాటా పవర్ రెన్యూవబుల్ లిమిటెడ్ ప్లాంటు, చింతా గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ప్రాజెక్టులకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు పేర్కొన్నారు. తోటపల్లి బ్యారేజి నుంచి 24 ఎంసీఎం నీటి ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి పార్థసారథి పేర్కొన్నారు. దీనితో పాటు ఎవాపరేషన్ లాసెస్‌కు కూడా నీటిని కేటాయించినట్లు తెలిపారు. రిలయన్స్ కన్స్యూమర్ ప్రాడెక్ట్‌ల కింద కర్నూలు జిల్లాలో రూ.758 కోట్లతో ఫ్యాక్టరీ నెలకొల్పడానికి ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా 500 మందికి ఉద్యోగాలు వచ్చేలా చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు. టూరిజం పాలసీ ఒక గేమ్ ఛేంజర్ అందుకే దానిపై కేబినెట్ ప్రత్యేక దృష్టిపెట్టినట్లు చెప్పుకొచ్చారు. దానికోసం ప్రత్యేకమైన ల్యాండ్ పార్సిల్స్ ఏర్పాటు చేయలని కేబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు.


సమావేశంలో మాట్లాడుతున్న హెల్త్ సూపర్వైజర్ శర్మష్ వలి

## ప్రతి విద్యార్థిని ఉన్నత చదువులు చదవాలి

**పెద్దపప్పూరు, అక్టోబర్ 10:**
పెద్దపప్పూరు మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా విద్యార్థినిలకు ప్రిన్సిపాల్ భయమ్మ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాశాఖ అధికారి రవికుమార్ మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లోనూ ఎంతో ప్రగతి సాధిస్తున్నారన్నారు. ప్రతి విద్యార్థిని ఉన్నత చదువులు చదవాలన్నారు. ఒక మహిళ ఉన్నత విద్యను అభ్యసిస్తే ఆ మహిళ ఇంకొక తరానికి విద్యను అందిస్తుందని ఆకాంక్షించారు. అంగన్వాడీ సూపర్వైజర్ విజయకుమారి మాట్లాడుతూ ఆత్మవిశ్వాసంతో ఎలాంటి సమస్యనైనా ఎదుర్కొనే దృఢసంకల్పాన్ని అలవర్చుకోవాలన్నారు. 18 సంవత్సరాలు పైబడిన తర్వాత మాత్రమే వివాహం చేసుకోవాలన్నారు. బాలికల హక్కులు, పోషకాహారం గురించి తెలియజేశారు. పంచాయతీ కార్యదర్శి కాసిఫ్ మాట్లాడుతూ బాల్య వివాహాల నివారణకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శర్మష్ వలి, ఆరోగ్య వెంకట లక్ష్మమ్మ పర్యవేక్షకులు, ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


బాలికల దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహిస్తున్న బాలికలు, హెల్త్ సిబ్బంది

# తాడిపత్రి అభివృద్ధికి కదిలిరండి

### హౌస్ వైఫ్ నిజమైన అడ్మినిస్ట్రేట్.. గృహిణిలు, యువతులకు పిలుపు.. మునిసిపల్ ఛైర్ పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి..

**తాడిపత్రి, అక్టోబర్ 10:**
గృహిణిలు, మహిళలు, యువతులు తాడిపత్రి అభివృద్ధి కోసం నడుం బిగించాలని మునిసిపల్ చైర్ పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి శుక్రవారం ప్రకటనలో పిలుపునిచ్చారు. హౌస్‌వైఫ్ నిజమైన అడ్మినిస్ట్రేట్ అని, తాడిపత్రి పట్టణం గృహిణిల సహకారంతో అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెంది రాష్ట్రంలో ముందువరుసలో నిలబడుతోందన్నారు. ఈ రోజు మనం ఎదుర్కొంటున్న ఒక తీవ్రమైన సమస్య అండర్ గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థ క్రమంగా కుప్పకూలిపోవడం, ప్రజలకు తగిన అవగాహన లేకపోవడం వల్లనేనన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజిలోకి నీటిలో కరిగే వస్తువులు మాత్రమే వెళ్లాల్సి ఉందన్నారు. మనం డబ్బు పెట్టి కోనుగోలు చేసిన, ప్రతి రోజూ ఉపయోగించే గ్లాసులు, సలాకులు, స్పూన్లు, ప్లాస్టిక్ సంచులు, వస్త్రాలు, ఇతర వస్తువులను డ్రైనేజిలోకి వేస్తున్నారని, దీని ఫలితంగా డ్రైనేజి పూర్తిగా బ్లాక్ అవుతుందని, భయంకరమైన దుర్వాసన వ్యాపిస్తుందని, మురికి నీళ్లు రోడ్లపై పొంగిపొర్లుతున్నాయన్నారు. మన పిల్లలు, కుటుంబాలు అనారోగ్య వాతావరణంలో జీవిస్తున్నామన్నారు. నేడు లక్ష నుండి 1.30 లక్షల జీతం ఇచ్చినా, డ్రైనేజీ శుభ్రం చేసేందుకు కార్మికులు రావడం లేదని, రేపు రెండు లక్షలు ఇచ్చినా పనిచేసేవారు దొరకడం కష్టతరమన్నారు. క్రమశిక్షణ లేకుంటే, మన పిల్లలు, భవిష్యత్తు తరాలు బతకడం కష్టతరమౌతుందన్నారు. ఇందుకు గృహిణిల సహకారం అవసరం అన్నారు. ఎందుకంటే, హౌస్ వైఫ్ నిజమైన అడ్మినిస్ట్రేట్ యని తెలిపారు. ఇంటిని సమర్థంగా నడిపే మీ అనుభవం అద్భుతమైందని, భర్త తెచ్చిన జీతం 30 రోజులు బడ్జెట్లో ఖర్చు చేయడం, కటుంబాన్ని క్రమశిక్షణతో నడపడం ఇదంతా నిజమైన అడ్మిన్ట్రేషన్ అన్నారు. మీ ఇంటిని మీరు ఎలా నడుపుతున్నారో, అలాగే తాడిపత్రి పట్టణాన్ని కూడా నడపగలరన్నారు. హౌస్ వైఫ్ అన్నది సులభమైన పనికాదని, ఇది అత్యంత రిస్క్‌తో కూడుకున్న బాధ్యతయని, అదే రిస్క్ అదే నైపుణ్యం, అదే అంకితభావం మనకు ఇప్పుడు తాడిపత్రి పట్టణానికి కావాలన్నారు. మీ శక్తిని నేను నమ్ముతున్నానని, మహిళలు, ఆడప్లిలలు పని ఏదైనా చక్కగా చేస్తారన్నారు. అడ్మినిస్ట్రేషన్లో మీ నైపుణ్యానికి సాటిలేదని, మీరు నడుంబిగిస్తే తాడిపత్రిని మరింత సుందరంగా, స్వచ్ఛంగా తీర్చి దిద్దగలమన్నారు. త్వరలో ఒక ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తున్నానని తెలిపారు.



15 రోజులకు ఒకసారి నెలలో రెండు రోజులు సమావేశాలు నిర్వహిస్తామని, ప్రజలకు డ్రైనేజీ వ్యవస్థ గురించి అవగాహన కల్పిస్తామని, ప్రతి ఇంటికి వెళ్లి, సరైన పద్ధతులు తెలియజేయలని, పిల్లలకు, కుటుంబాలకు క్రమశిక్షణ నేర్పించాలన్నారు.
అందరికీ చెప్పవలసిన విషయాలు..
అండర్ డ్రైనేజీలోకి నీటిలో కరిగే వస్తువులు మాత్రమే వెళ్లాలని, ప్లాస్టిక్ గ్లాసు, లోహపు వస్తువులు వేయకూడదని, చెత్తను సరైన పద్ధతిలో పారవేయాలని, క్రమశిక్షణతో స్వచ్ఛత పాటించాలని తెలిపారు. సామాజిక సేవలో నిజమైన ఆనందం ఉందని, సామాజిక సేవ చేయడంలో చాలా తృప్తి ఉంటుందని, చాలా సంతోషం దొరుకుతుందని తెలిపారు. మన పిల్లలు ఆరోగ్యంగా పెరుగుతారని, పట్టణం శుభ్రంగా మారుతుందన్నారు. భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణం లభిస్తుందని, మీ పేరు చరిత్రలో నిలిచిపోతుందని తన హృదయపూర్వక విజ్ఞప్తియని తెలిపారు.
సామాజిక స్పృహ ఉన్న మీరు తప్పకుండా ముందుకు రావాలని, కనీసం 15 రోజులకు ఒకసారి అయినా మనం కలసి ప్రజలను చైతన్యపరుద్దామన్నారు. తాడిపత్రి పట్టణంలో మన పిల్లల భవిష్యత్తు కోసం పట్టణాన్ని సుందరంగా, స్వచ్ఛంగా తీర్చిదిద్దే బాధ్యత మనందరిదీయని, మీరు నాతో కలిసి నడుస్తారని, ప్రజల్లో అవగాహన తీసుకువస్తారని నాకు పూర్తి నమ్మకం ఉందన్నారు. మీ శక్తితో మీ అంకితభావంతో మన తాడిపత్రిని మరింత సుందరంగా మారుద్దాం. త్వరలోనే సమావేశ వివరాలు తెలియజేస్తామన్నారు. దయచేసి మీ సహాయ, సహకారం అందిస్తారని ఆశిస్తున్నానన్నారు. తాడిపత్రి మార్పుకోసం కృషిచేయాలకున్న వారు ఈక్రింద నెంబర్లలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరుకుంటున్నానన్నారు.
పేర్లు నమోదు చేసుకునేవారు 9441145966, 9177433002, 9154118711 నెంబర్లకు ఫోన్ చేసి తమ వివరాలను తెలపాలని కోరారు. ప్రతిక్షణం మీ కోసం పరితపిసున్నానని మునిసిపల్ చైర్ పర్సన్ జేసీ ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.

# ఆత్మకూరులో ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

**ఆత్మకూరు, అక్టోబర్ 10:**
ఆత్మకూరు శ్రీ గోల్డెన్ బెల్స్ పాఠశాలలో శుక్రవారం రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ శతాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. విశ్రాంత ఉపాధ్యాయులు ఎల్లప్ప అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విశ్రాంత సైనిక అధికారి చిరంజీవి రెడ్డి ముఖ్యవక్తగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 60000చోట్ల లక్షకు పైగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. డాక్టర్ కేశవరావు బలిరామ్ హెడ్గేవార్ 1925లో నాగపూర్‌లోని మోహితేవాడ బస్తీలో చిన్న పిల్లలతో సంఘ శాఖ ప్రారంభించారు. 100 సంవత్సరాలలో సంఘం ఎలా విస్తరించిందో ప్రపంచం నేడు కనులారా దర్శిస్తోందన్నారు. 1940లో డాక్టర్ జి స్వర్గస్తులయ్యాక రామకృష్ణ పరమహంస శిష్యులకు శిష్యుడైన మాధవ సదాశివ రావు గోల్వాల్కర్ (గురూజీ) సంఘాన్ని విశ్వవ్యాప్తం చేశారు. గురూజీ హయాంలో అనేక సంస్థలు ఆవిర్భవించి సనాతన ధర్మ వ్యాప్తికి కృషి చేస్తున్నాయి అన్నారు. 100 సంవత్సరాల తర్వాత సంఘం పంచ పరివర్తన పేరుతో ఐదు రకాల కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఆలోచించింది. అందులో సామాజిక సమరసత, కుటుంబ ప్రబోధన్, ఆత్మనిర్భరభారత్, పర్యావరణము, పౌర నియమాలు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించనున్నదన్నారు. దురదృష్టవశాత్తు ఈ 100 సంవత్సరాల వ్యవధిలో సంఘంపై మూడుమార్లు నిషేధం విధించారని పేర్కొన్నారు. 1948లో గాంధీ హత్య అనంతరం ఒకమారు, 1975లో ఎమర్జెన్సీలో ఒకమారు, 1992లో అయోధ్యలో అక్రమ కట్టడం కూల్చివేత సందర్భంగా ఒకమారు మొత్తం మూడుసార్లు సంఘంపై నిషేధం విధించారన్నారు. ఈ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా పదివేల జనాభా ఉన్న ప్రతి చోట ఒక సమ్మేళనం, ప్రతిష్ఠిత వ్యక్తులతో జిల్లా స్థాయిలో ఒక సమ్మేళనం, యువకులకు ఒక కార్యక్రమం, రాబోయే దసరా నాటికి ప్రతి మండలంలోని మూడు శాఖలు ప్రతి బస్తీలోనూ మూడు శాఖలు స్థాపించాలని సంఘం భావించింది. ఈ రకంగా ఏడాది పాటు అనేక రకాలైనటువంటి కార్యక్రమాలు రూపొందించి గ్రామీణ స్థాయి వరకు సంఘ పరిచయం చేయాలని, దేశభక్తులను తయారు చేయాలని సంఘం నిర్ణయించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గోల్డెన్ బెల్స్ పాఠశాల కరస్పాండెంట్ వెంకటరామిరెడ్డి, సామాజిక సమరసత జిల్లా సంయోజక్ రేనాటి నాగేశ్వర రెడ్డి, రూరల్ ఖండ కార్యదర్శి జూటూరు రమేష్., రఘునాథరెడ్డి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# రాయితీ గుట్టు.. అయ్యేనా రట్టు...

### ఎన్‌హెచ్‌డిసి 'పట్టు' రాయితీపై అనుమానాలు .. క్షేత్రస్థాయి విచారణకు త్రిసభ్య కమిటీ.. అక్రమాలపై విచారణ సక్రమంగా సాగేనా..

**యాడికి, అక్టోబర్ 10:**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కార్మికులకు ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్నా ఆ పథకాల మాటున ఆక్రమార్కులు కూడా అన్నే మార్గాల్లో దోపిడీలకు తెగబడుతున్నారు. చేనేతలకు లబ్ధి చేకూర్చాల్సిన పట్టు రాయితీపై కూడా అవినీతి గద్దలు వాలినట్లు, చేనేతల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని సరఫరాదారుడు. వినియోగదారుడు. అనే రెండు పాత్రలు అక్రమార్కులే పోషించి ప్రభుత్వ ధనాన్ని రూ. లక్షలకు లక్షలు భోంచేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తడంతో ప్రభుత్వం ప్రత్యేక విచారణకు ఆదేశించినట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే చేనేత జౌళిశాఖ అదనపు సంచాలకులు మురళీ కృష్ణ ఆధ్వర్యంలో డిప్యూటీ డైరక్టర్ అనిల్ సాహు, చేనేత జౌళిశాఖ ఏడీ బెన్ హ బృందంతో కూడిన త్రిసభ్య కమిటీని క్షేత్రస్థాయి విచారణకు నియమించారు. ఫలితంగా ఈ కమిటీ బృందంతో పాటు చేనేత జౌళి శాఖ ఏడీలు వరప్రసాద్, హరికృష్ణ, ఏడీవోలు మురళీ, శ్రీనివాసులు తాడిపత్రి, చిన్నపాలమద, యాడికి వంటి ప్రాంతాల్లో సరఫరాదారులు. వినియోగదారుల వాస్తవ స్థితిగతులపై విచారణ చేపట్టారు. 2019 నుంచి 2024 వరకు అమాయక చేనేతల పట్టు రాయితీ పుస్తకాలు సేకరించి, వారికి తృణమో ఫణమో విదిల్చి తామే సరఫరాదారులుగానూ, తామే వినియోగ దారులు గానూ మాయా ప్రపంచం సృష్టించి రూ. లక్షలు కొల్లగొట్టినట్లు ఆరోపణలు వెల్లువెత్తడంతో ప్రస్తుతం కూటమి ప్రభుత్వ విచారణ చేపట్టినట్లు తెలుస్తోంది. కడప, అనంతపురం జిల్లాల్లో ఇలాంటి నయా మోసం వెలుగు చూడటంతో


రాయితీ పట్టు


క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహిస్తున్న త్రిసభ్య కమిటీ బృందం

సరఫరాదారులు నిజంగానే పట్టు సరఫరా చేశారా పట్టు వాస్తవంగానే కార్మికులకు చేరిందా, పట్టు రాయితీ లబ్ది చేనేతలకు సమకూరిందా అనే అంశాలపై ఈ త్రిసభ్య కమిటీ పరిశీలించనున్నట్లు త్రిసభ్య బృందం తెలిపింది. తమిళనాడులోని సేలమ్ కేంద్రంగా సంగీత టెక్స్ టైల్స్, మణి సిల్క్, శ్రీరామంజనేయం సిల్క్స్, సుసి ఎంటర్ ప్రైజెస్ విగ్నేస్ యాప్స్, మదనపల్లిలో పద్మావతి సిల్క్ ట్విస్టింగ్ ఇండస్ట్రీ. అనంతపురంలో చరణ్ సిల్క్ 96 ట్విస్టింగ్, తాడిపత్రిలో బుగ్గరామలింగేశ్వర ట్విస్టింగ్ ఇండస్ట్రీ, యాడికిలోని లాలెపు తోటలో శ్రీబాలాజీ సిల్క్ ట్విస్టింగ్ యూనిట్ అనేవి ప్రొడ్యూసర్ కంపెనీలుగానూ, తాడిపత్రికి చెందిన రామాంజనేయ, రామేశ్వర, మంజునాథ అనే ఏజెన్సీలు చేనేతలకు పట్టు సరఫరా చేసినట్లుగా రికార్డులు సృష్టించి ఎన్ హెచ్ డి సి నుంచి రాయితీ సొమ్ము స్వాహా చేసినట్లు కార్మిక సంఘాల నుంచి ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. వీటిపై ప్రభుత్వానికి ఫిర్యాదులు అందడంతో చేనేత జౌళి శాఖ ప్రత్యేక విచారణకు ఆదేశించడం ప్రస్తుతం చేనేత వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. 2019 నుంచి 2021 వరకు మూడేళ్లలోనే రూ. 27.38 లక్షల రాయితీ విడుదలైనట్లు, ఈ రాయితీ చేనేతలకు అందిందా లేదా అనేది ఈ విచారణ బృందం తేల్చాల్సి ఉంది. ఇంకా 2022, 2023, 2024 ఏడాదిల్లో ఎంత రాయితీ సొమ్ము విడుదలైందనే విషయం కూడా తేలాల్సి ఉంది.. క్షేత్రస్థాయిలో చేనేత కార్మికులకు అందాల్సిన రాయితీ సొమ్మును ఓ మాయా ప్రపంచం సృష్టించి కాజేసిన అక్రమార్కుల గుట్టు ఈ విచారణతో రట్టయ్యేనా అని చేనేతలు, కార్మికసంఘాలు ఎంతో విశ్వాసంతో ఎదురు చూస్తున్నారు. పూర్తి విచారణానంతరం పట్టు రాయితీ ఏ మేరకు సద్వినియోగమయ్యిందో. దుర్వినియోగమయ్యిందో తేలనుంది.


జీఎస్టీ తగ్గింపు పోస్టర్ విడుదల చేస్తున్న ఎంపీటీవో సూపరింటెండెంట్ నాగేశ్వర్ రెడ్డి సచివాలయ సిబ్బంది

## సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై అవగాహన

### ఎంపీడీవో సూపరింటెండెంట్ నాగేశ్వర్ రెడ్డి..

**యాడికి, అక్టోబర్ 10 :**
యాడికి మండల కేంద్రంలోని పాత పోలీస్ స్టేషన్ సర్కిల్‌లో ఉన్న చంద్రమౌళి ఎలక్ట్రానిక్ షాపులో శుక్రవారం ఎంపీడీవో సూపరింటెండెంట్ నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ పై అవగాహన కలిగించారు. ఈ సమావేశంలో నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ కొన్ని వస్తువులపై 12 శాతం నుండి ఐదు శాతానికి తగ్గించిందన్నారు. కొన్ని దుస్తుఉ, టెలివిజన్లపై జీఎస్టీ తగ్గడం వల్ల రూ.3,500 ఆదా అవుతోందన్నారు. అలాగే కూలర్. ఏసీలపై కూడా 2.800 రూపాయలు తగ్గుతుందన్నారు. జిఎస్టి తగ్గిచడం ప్రజలకు లాభం చేకూర్చేలా ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో షాప్ యజమాని చంద్రమౌళి. సచివాలయ కార్యదర్శులు సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.


మృతి చెందిన బాలుడు రుతిక్

## జ్వరంతో మూడేళ్ల బాలుడి మృతి

**యాడికి, అక్టోబర్ 10 :**
యాడికి మండల కేంద్రంలోని చెన్నకేశవ కాలనీకి చెందిన రంగస్వామి, చాముండేశ్వరి దంపతుల కుమారుడు రుతిక్ (3) జ్వరంతో బాధపడుతూ శుక్రవారం మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. గత మూడు రోజుల నుండి జ్వరం వస్తుండడంతో తాడపత్రి లోని ఓ వైద్యశాలలో వైద్యం చేయించారు జ్వరం నయం కాకపోవడంతో తల్లితండ్రులు తన కుమారుని అనంతపురం నందు ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం నిర్వహిస్తూ ఉండగా శుక్రవారం ఉదయం మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. ఈ బాలుడికి ఫిక్స్ రావడం కూడా జరిగిందని వీటికి 20 వేల రూపాయలతో సూది కూడా వేసుకొట్లు సమాచారం. బాలుడు మృతితో తల్లిదండ్రులు శోకసముద్రంలో మునిగిపోయారు.


కన్నీరుమున్నీరవుతున్న కుటుంబ సభ్యులు

# శ్రీ విఘ్నేశ్వరాలయంలో సంకష్ట చతుర్థి వేడుకలు

### స్వామివారికి ప్రత్యేక అభిషేకం.. పల్లకి సేవలో పాల్గొన్న భక్తులు..

**బెళుగుప్ప, అక్టోబర్ 10:**
బెళుగుప్ప శ్రీ విఘ్నేశ్వర స్వామి ఆలయంలో ప్రతి నెలలో వచ్చే సంకష్ట చతుర్థిని ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహిస్తారు. అందులో భాగంగానే శుక్రవారం సంకష్ట చతుర్థి వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహించారు. సంకష్ట చతుర్థి ని పురస్కరించుకొని శుక్రవారం ఉదయమే శ్రీ విఘ్నేశ్వర స్వామి మూలవిరాట్ కు ఆలయ ప్రధాన అర్చకులు రాంబాబు స్వామి, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారికి పంచామృతాభిషేకం, వివిధ రకాల పూలతో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. "ఓం గం గణపతయే నమః" అంటూ భక్తులు నామస్మరణంతో స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో ఉంచి పూజలు అనంతరం పల్లకి సేవ నిర్వహించారు. పల్లకి సేవలు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు అందజేశారు.


శ్రీ విఘ్నేశ్వరాలయంలో అభిషేకం ప్రత్యేక అలంకరణలో శ్రీ విఘ్నేశ్వర స్వామి


సంకష్ట చతుర్థి పూజల్లో పాల్గొన్న భక్తులు

# ముగిసిన భాగవత సప్తాహం

### ముగింపు సందర్భంగా హోమం పూర్ణాహుతి.. భాగవతంపై అవగాహన ర్యాలీ ..

**ఆత్మకూరు, అక్టోబర్ 10 :**
అనంతపురం నగరంలోని టవర్ క్లాక్ వద్ద అమరనాథ్ నూతన భవనంలో శుక్రవారం భాగవత సప్తాహ కార్యక్రమం ముగిసింది. ముగింపు సందర్భంగా యాగం నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. అనంతరం భాగవతంపై ప్రజలకు అవగాహన కలిగించడానికి టవర్ క్లాక్ వద్ద నుండి సప్తగిరి వరకు భాగవత సమాజ సభ్యులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ నగరం నడిబొడ్డున అమరనాథ్, అన్నపూర్ణమ్మ దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన భాగవత సప్తాహం అద్భుతంగా జరిగిందని వక్తలు కొనియాడారు. భాగవతులు అందరూ క్రమశిక్షణతో మెలగి భాగవత సమాజ నిర్వాహకులకు సహకరించాలన్నారు. పురాణాలను చదివేటప్పుడు నాటకాల శైలి పనికిరాదని దీనిని ఎవరు హర్షించరని ఈ విషయం పట్ల సభ్యులందరూ ఆలోచించాలన్నారు. భాగవత సప్తాహనిర్వాహకుడు అమరనాథ్ ఏడు రోజులపాటు సమాజ సభ్యులకు వసతి సౌకర్యాలు కల్పించడమే కాకుండా ముగింపు సందర్భంగా భాగవతులందరికీ శాలువాలు మెమొంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దత్త రాజ మునీంద్ర స్వామి, బొమ్మలాటపల్లి ఈశ్వరయ్య స్వామి, భాగవత సమాజ గౌరవాధ్యక్షుడు పత్తిపాటి చిన్న సుబ్బయ్య నాయుడు, రేనాటి నాగేశ్వరరెడ్డి, గంటల బ్రహ్మానంద రెడ్డి, పూజారి దాసిరెడ్డి, 80 మందికి పైగా భాగవత సమాజ సభ్యులు పాల్గొన్నారు.



అనంతపురంలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న భాగవత సమాజం సభ్యులు


భాగవతసప్తాహానికి హాజరైన భాగవతులు. భాగవతులను సత్కరిస్తున్న నిర్వాహకుడు అమరనాథ్



సమావేశమైన చౌడేశ్వరి మండల సమాఖ్య నూతన కార్యవర్గ సభ్యులు

## నూతన మండల సమాఖ్య అధ్యక్షురాలుగా అనీఫా బి

**తనకల్లు, అక్టోబర్ 10:**
తనకల్లు చౌడేశ్వరి మండల సమాఖ్య నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. తనకల్లులో శుక్రవారం చౌడేశ్వరి మండల సమాఖ్య 23వ వార్షిక మహాసభ నిర్వహించారు. అధ్యక్షురాలు ఏపీఎం జయంతి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. 2024-2025 ఆర్థిక లావాదేవీలను వెల్లడించడంతో పాటు పాత పాలకవర్గ సభ్యులను తొలగిస్తూ వారి స్థానంలో కొత్త పాలకవర్గ సభ్యులను ఎంపిక చేశారు. అధ్యక్షురాలుగా అనీఫా బి, కార్యదర్శిగా ఉమాదేవి, కోశాధికారిగా మంజుల, ఉపాధ్యక్షురాలుగా సాలెమ్మ, ఉప కార్యదర్శిగా నాగమ్మను ఎంపిక చేశారు. ఈ పాలకవర్గం రెండు సంవత్సరాలు కొనసాగించాలని మహాసభలో తీర్మానం చేశారు. ఈ సమావేశానికి మండల సమాఖ్య సిబ్బంది సీసీలు, ఎఫ్‌పిఓ అధ్యక్షురాలు, ఫ్‌పిఓ సీసీ అకౌంటెంట్‌లు పాల్గొన్నారు.



పోలీసుల అదుపులో ఉన్న ఇసుక ట్రాక్టర్లు

## ఇసుక అక్రమ రవాణాపై ఆర్డీవో ప్రత్యేక దృష్టి

**బత్తలపల్లి, అక్టోబర్ 10:**
మండలంలోని చిత్రావతి పరివాహక గ్రామాల నుండి జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాపై ధర్మవరం ఆర్డీవో మహేష్ ప్రత్యేక దృష్టి సారించారు.?ఇందులో భాగంగానే, గురువారం రాత్రి రెవెన్యూ, పోలీస్ సిబ్బందితో కలసి ఆర్డీఓ స్వయంగా దాడుల్లో పాల్గొన్నారు. అక్రమ రవాణాకు సిద్ధంగా ఉంచిన ఒక టిప్పర్, రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకొని, స్టేషన్‌కు తరలించారు. అక్రమ రవాణాదారులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సోమశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సోమశేఖర్, రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన విద్యార్థులతో, ఉపాధ్యాయులు

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**బత్తలపల్లి, అక్టోబర్ 10 :**
క్రీడా రంగంలో మాల్యవంతం ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. అక్టోబర్ 8న అనంతపురం ఇండోర్ స్టేడియంలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లాస్థాయి జిమ్నాస్టిక్ పోటీల్లో అద్భుతంగా రాణించిన ముగ్గురు విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు.?నందన కుమారి, అశ్వని (8వ తరగతి),రాము (9వ తరగతి) తమ ప్రతిభతో అందరి దృష్టిని ఆకర్షించారు. ముఖ్యంగా ఫార్వర్డ్, బ్యాక్ వర్డ్, స్కైరోల్ విభాగాలలో వీరు చూపిన నైపుణ్యంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు తెలిపారు. ?పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెన్న కృష్ణారెడ్డి మరియు ఫిజికల్ డైరెక్టర్ నాగరాజు మాట్లాడుతూ, విద్యార్థుల కృషి అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా పాఠశాల కమిటీ చైర్మన్ ఈశ్వర్ నాయుడు సహా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు క్రీడాకారులను ఘనంగా సన్మానించి, రాష్ట్రస్థాయిలోనూ విజయం సాధించాలని ఆకాంక్షించారు.

## వ్యక్తి అదృశ్యం

**రొళ్ల, అక్టోబర్ 10 :**
కాకి గ్రామనికి చెందిన షబ్బీర్ భాష (63) ఈనెల 6 న రాత్రి 10 గంటలకు ఇంట్లో పండుకొన్నాడు. తెల్లావారు జామున 5 గంటలకు లేచి చూడగా షబ్బీర్ బాషా ఇంటి నుండి ఎక్కడికో వెళ్లిపోయినాడని ఇంతవరకు తిరిగి రాలేదు అని, ఎక్కడో తప్పి పోయినాడని అతని ఆచూకీ



కనుగొనమని తప్పిపోయిన వ్యక్తి అతని భార్య శంషాద బీ వయస్సు ఫిర్యాదు చేసినట్లు ఎ ఎస్ ఐ హీదాయాతుల్లా తెలిపారు. ఈమెరకు కేసు నమోదు చేసినట్లు అయన తెలిపారు.



నల్లమాడలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో తనిఖీలు నిర్వహిస్తున్న ప్రత్యేక అధికారి కిష్టప్ప

## వసతి గృహాల తనిఖీ

### జిల్లా విద్యాధికారి కిష్టప్ప..

**నల్లమాడ, అక్టోబర్ 10:**
మండలంలోని ప్రభుత్వ వసతి గృహాలను మండల ప్రత్యేక అధికారి, జిల్లా విద్యాధికారి కిష్టప్ప శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నల్లమాడ లోని బిసి వసతి గృహం, గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల గదులు, టాయిలెట్లు పరిశీలించారు. వసతి గృహాల్లోని విద్యార్థుల కోసం ప్రభుత్వం నిర్దేశించిన విధంగా భోజన వసతి కల్పించాలని సూచించారు. గదులతోపాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులు డార్మిటరీలో ఉన్నప్పుడు దోమకాటుకు గురి కాకుండా గదుల కిటికీలు అన్నిటికీ మెస్ లను తప్పకుండా వేయించాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పై ఎప్పటికప్పుడు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలితే వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లి విద్యార్థులకు మెరుగైన చికిత్సలు అందజేయాలన్నారు. విద్యార్థులకు అందజేసే త్రాగునీటి విషయంలో రాజీ పడకుండా శుద్ధ జలాన్ని అందజేయాలన్నారు. దాంతోపాటు నీటి ట్యాంకులు పరిశుభ్రంగా ఉండేలా జాగ్రత్త పడాలన్నారు. విద్యార్థుల కోసం భోజనం మండే సమయంలో పూర్తిస్థాయిలో పరిశుభ్రత చర్యలు పాటించాలని హితువు పలికారు. వసతి గృహాల్లో ఉన్న విద్యార్థులకు ఎటువంటి సమస్య వాటిల్లిన వసతి గృహాల వార్డెన్లపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ప్రేమ నారాయణ, ఎంపీడీవో జి శ్రీనివాసులు, పలువురు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం



విద్యార్థినులకు బహుమతుల ప్రధానం చేస్తున్న దృశ్యం

**నల్లమాడ, అక్టోబర్ 10:**
నల్లమాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. కార్యక్రమానికి విశిష్టాధిగా హాజరైన మండల ప్రత్యేక అధికారి కిష్టప్ప మాట్లాడుతూ బాలికా సంరక్షణ లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ ప్రతి విద్యార్థిని చదువులో రాణించాలన్నారు. ప్రస్తుత సమాజంలో బాలికలు వ్యక్తిగత పరిరక్షణ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు పౌష్టికాహార వస్తువుల ప్రదర్శన నిర్వహించారు. వ్యాసరచన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. అనంతరం బేటి బచావో, బేటి పడావో నినాదంతో గ్రామంలో విద్యార్థులు కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడి వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



అంతర్జాతీయ బాలిక దినోత్సవం ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

### ఎఇ నిజాముద్దీన్ ..



**రొళ్ల, అక్టోబర్ 10 :**
మండలంలొని రొళ్లతో పాటు బి.జి హళ్లి 33/11కెవి సబ్ స్టేషన్ పరిధిలోని రొళ్ల, వన్నారపల్లి,హెచ్.ఎం పల్లి హొట్టేబెట్ట,బి.జి హళ్లి ఎం.రాయపురం,హెచ్.టి హళ్లి గ్రామాల పరిధిలో శనివారం ఉదయం 09.00 గంటల నుండి 4.00 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని ఏ.ఇ నిజాముద్దీన్ తెలిపారు.రొళ్ల సబ్ స్టేషన్ లొ అత్యవసర మరమత్తుల కారణంగా విద్యుత్ సరఫరా ఉండదన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సంస్థతో సహకరించాలని నిజాముద్దీన్ కోరారు..

## బోధనేతర భారం మోయలేం .. బహిష్కరిస్తున్నాం

### ఫ్యాప్టో నాయకులు..



బోధ నేతర కార్యక్రమాలను బహిష్కరిస్తూ ఎంఈఓ గోపాల్‌నాయక్‌కు వినతిపత్రం అందిస్తున్న ఫ్యాప్టో నాయకులు

**నంబులపూలకుంట, అక్టోబర్ 10:**
ప్రభుత్వం విద్యారంగంలో అవలంభిస్తున్న ప్రయోగాలు ఉపాధ్యాయున్ని బోధనకు దూరం చేస్తున్నాయని శుక్రవారం నుండి బోధనేతర కార్యక్రమాలను బహిష్కరిస్తున్నామని ఫ్యాప్టో నాయకులు అన్నారు. ఈ మేరకు ఎంఈఓ గోపాల్ నాయక్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 7వ తేదీ విజయవాడలో జరిగిన ఫ్యాప్టో రాష్ట్రకార్యవర్గంలో తీసుకున్న బోధనేతర కార్యక్రమాల బహిష్కరణ నిర్ణయాన్ని జిల్లాలోని అన్ని పాఠశాలల్లో అమలు చేస్తున్నామని తెలిపారు.విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, విద్యార్థులకు పాఠ్యాంశాల బోధన తప్ప మరే ఇతర కార్యక్రమాలను నిర్వహించబోమని తెలిపారు. పాఠశాలలు ప్రారంభం నుండి యోగాంధ్ర కార్యక్ర మాలు, మెగా పేరెంట్ టీచర్ మీటింగ్, జీఎస్టీ 2.0 పేరుతోనే మొక్కల పెంపకం, విద్యార్థుల వివరాలు, విద్యా కానుకలను విద్యార్థులకు అందజేయడం వాటి వివరాలను కూడా ఆన్లైన్ చేస్తున్నారు. దీంతోపాటు రోజుకు ఒక నివేదిక, గూగుల్ షీట్, ఆన్లైన్ పనులను చేసి ఎంఈఓ ఆఫీస్ కు పంపాల్సిన పరిస్థితి ఉంది. రోజువారి బోధనేతర పనులతో ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. చేసిన పనే పలు దఫాలు ఆఫ్లైన్ ఆన్లైన్ చేయాలని పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయులపై తీవ్ర ఒత్తిడి చేస్తున్నారని విమర్శించారు.అసెస్మెంట్ పుస్తకాలు, టీచర్ హ్యాండ్ బుక్ ఉపాధ్యాయులకు పరిధికి మించి భారంగా మారిందని ఈ పరిస్థితులన్నీ ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తూ బోధన కుంటుపడేలా చేస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలను పూర్తిగా విస్మరించిందని, తక్షణం విద్యారంగా ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో నాయకులు వెంకట్రామిరెడ్డి, సందీప్, శంకర్, గోవర్ధన్ రెడ్డి, వెంకట రమణారెడ్డి, పూర్ణానంద రెడ్డి, పర్వత రెడ్డి, హబీబుల్లా, హరి ప్రసాద్, రమణయ్య మరియు ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.





గాండ్లపెంటలో ఎంఈఓ కృష్ణనాయక్‌కు మెమోరాండం ఇస్తున్న ఫ్యాప్టో నాయకులు.
తలుపుల ఎంఈఓ వెంకటరాముడుకు వినతిపత్రం ఇస్తున్న ఫ్యాప్టో నాయకులు

# దెబ్బల టీచరమ్మ!

### పిల్లలను గొడ్డును బాదినట్టు బాదేస్తోన్న వైనం!
### పిల్లల పట్ల ఏహ్యభావ్యం..
### బెగ్గర్స్ అంటూ కించపరిచే వ్యాఖ్యలు..
### ప్రభుత్వ స్కూళ్లలో చదవడం చిన్నతనమా.
### ఆమె దెబ్బకు అందరూ హడల్..
### క్రమశిక్షణ అవసరమే..
### విచక్షణ కోల్పేతే ఎలా..



నల్లమాడ జిల్లా పరిషత్ హైస్కూల్

**నల్లమాడ, అక్టోబర్ 10 :**
విద్యార్థులు విద్యార్థి దశనుంచే క్రమశిక్షణను అలవర్చుకుంటేనే జీవితంలో రాణిస్తారు. ఆ క్రమశిక్షణ గురించి పదేపదే నీతులు వల్లించే ఉపాధ్యాయులే చాలా చోట్ల గాడి తప్పుతుంటారు. తప్పులు చేస్తుంటారు. నల్లమాడలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు ఈ ఏడాది పాఠశాల ప్రారంభం సమయంలో బదిలీపై వచ్చిన ఓ టీచరమ్మ విచక్షణ కోల్పోతున్నారు. తప్పుచేసిన విద్యార్థులకు దండన అవసరమే గానీ గొడ్డును బాదినట్టు బాదుతూ ఆ టీచరమ్మ విచక్షణను కోల్పోతున్నట్లు అదే పాఠశాలలో పనిచేసే సిబ్బంది చర్చించుకోవడం గమనార్హం. ఆమె బదిలీపై నల్లమాడ ఉన్నత పాఠశాలకు వచ్చినప్పటి నుంచి తనదైన వైఖరిని ప్రదర్శిస్తున్నారు. గ్రామ పెద్దలు ఎవరైనా పాఠశాలకు వెళ్లిన సమయంలో తోటి సిబ్బందితో వాడెంత, వీడెంత, ఏం పీక్కుంటారు అంటూ మాటతూలుతూ వ్యవహరిస్తుండటం క్షమార్హమని అంటున్నారు. ఇక విద్యార్థుల విషయానికొస్తే ఎవరిని ఎప్పుడు, ఎలా కొడుతారో తెలియక విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ బడికి వస్తున్నారు. 8,9,10 తరగతుల విద్యార్థులను ఓ దెబ్బ వేసినా తట్టుకోగలరేమోగానీ 6, 7వ తరగతి చదివే చిన్నారులను గొడ్డును బాదినట్టు బాదితే తట్టుకోలేరు. దసరా సెలవులకు ముందు ఆ టీచరమ్మ తన సబ్జెక్టుకు సంబంధించి హోంవర్కు ఇచ్చారు. అది చేసుకురాలేదంటూ బొగ్గలపల్లి రామాపురం గ్రామానికి చెందిన 7వ తరగతి విద్యార్థిని గొడ్డును బాదినట్టు కాళ్లు, చేతులు, వీపు విమానం మోత మోగించినట్లు సమాచారం. దీంతో ఆ విద్యార్థిని తల్లిదండ్రులు పాఠశాలకు వచ్చి టీచరమ్మపై ప్రధానోపాధ్యాయుడికి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఆరోజు టీచరమ్మ పాఠశాలకు రాకపోవడంతో ఎటువంటి గొడవ జరగలేదు. అదేవిధంగా చాలామంది విద్యార్థుల తల్లిదండ్రులు టీచరమ్మ తమ పిల్లలను చితకబాదుతున్న విషయం మండల విద్యాధికారి దృష్టికి తీసుకెళ్లగా ఆయన ప్రధానోపాధ్యాయుడికి ఫోన్ చేసి మరొక్కసారి ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పినట్లు సమాచారం. పిల్లలను ఎక్కువ కొడితే ఏవైనా సమస్యలు వస్తాయి కదా అని తోటి సిబ్బంది చెప్పినా నన్నెవ్వరూ ఏం చెయ్యలేరు. ఐ డోంట్ కేర్. నేనిలాగే వుంటా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నట్లు సమాచారం.
కాగా అ టీచరమ్మ దెబ్బలకు భయపడి పిల్లలు ఇతర సబ్జెక్టుల పీరియడ్లలో కూడా ఆమె బోధించే సబ్జెక్టు వర్క్ చేసుకుంటున్నట్లు తెలిసింది. ఆమె బదిలీపై వచ్చిన వారం రోజుల్లోనే కొంతమంది విద్యార్థినిలు అప్పట్లో ఇన్‌చార్జ్‌గా వున్న ప్రధానోపాధ్యాయుడి వద్దకు వెళ్లి ఈ మేడం మాకు వద్దుసార్, ఆమె మాటతీరు బాగాలేదు, చాలా చండాలంగా మాట్లాడుతోంది, కొడుతోందని తమ గోడు వెళ్లబుచ్చుకున్నట్టు తెలిసింది. అయితే ఆమె వచ్చి వారంరోజులే కదా అయ్యిందని, మారుతారులేమ్మా అని ఆ ఉపాధ్యాయుడు విద్యార్థినులకు సర్దిచెప్పి పంపినట్లు తెలిసింది. పిల్లల పట్ల ఆ టీచరమ్మ మాట తీరు కూడా చాలా కటువుగా ఉంటుందనే చెప్పాలి. విద్యార్థులతో మీరు బెగ్గర్స్‌రా.. అందుకే గౌవర్నమెంట్ స్కూల్‌కి వస్తున్నారు, ఇక్కడ మేము చెప్పినట్లు వినాల్సిందే అని దబాయించి మాట్లాడుతున్నట్లు సమాచారం. తప్పు చేసే విద్యార్థికి దండన అవసరమే. క్రమశిక్షణతో కూడిన విద్యాబోధన అవసరమే .కానీ వ్యక్తిగత సమస్యలు మనసులో ఉంచుకుని ఆ కోపాన్ని చిన్నారులపై చూపడం సబబు కాదని పిల్లల తల్లిదండ్రులు అంటున్నారు. పిల్లలు తల్లిదండ్రుల వద్ద కంటే ఉపాధ్యాయుల వద్దే ఎక్కువ సమయం వెచ్చిస్తారు. కేవలం గురువు మాత్రమే కాకుండా తల్లిదండ్రులుగా ఉపాధ్యాయులు తమ పాత్రను పోషించినప్పుడే విద్యార్థులు సులువుగా విజయం వైపు దూసుకెళ్తారు. విద్యార్థులను బానిసల్లా చూస్తే మాత్రం ప్రస్తుత రోజుల్లో తిరుగుబాటు తప్పదు. అలా చూసే ఉపాధ్యాయులు మూల్యం చెల్లించుకోక తప్పదన్న విషయాన్ని గ్రహించి మసలుకోవాల్సిన అవసరం వుంది. విద్యార్థులు నేనంటే భయపడాలి, ఇక్కడ నేను చెప్పిందే జరగాలి, నేనంటే అందరూ హడలవ్వాలి అన్న చందంగా వ్యవహరించే ఉపాధ్యాయులు ఒక్కసారి విద్యాహక్కు చట్టాన్ని గుర్తు చేసుకోవాలి. అలాంటి ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రుల ఆగ్రహానికి గురికాకతప్పదు. తప్పుచేసిన విద్యార్థులకు దండన అవసరమే, దానిని ఏఒక్కరు వ్యతిరేకించరు. అయితే బానిసలను చూసినట్లు చూస్తూ, హింసించే విధంగా వ్యవహరిస్తే మాత్రం చూస్తూ ఊరికే వుండరన్న విషయాన్ని టీచరమ్మ గ్రహించి విధినిర్వహణలో విద్యార్థులపై జులుం ప్రదర్శించకుండా, నోరు జారకుండా వ్యవహరించి విద్యార్థుల మనసుల్లో ఓ మంచి ఉపాధ్యాయనిగా గుర్తుండేలా తన విధినిర్వహణను కొనసాగించాలని కోరుకుందాం.


## బ్యాంకుల్లో భద్రతా చర్యలు చేపట్టాలి

### బ్యాంకర్లకు నోటీసులు.. ఎస్సై గోపి ..



బ్యాంకర్లకు నోటీసులు అందిస్తున్న హెడ్ కానిస్టేబుల్

**తనకల్లు, అక్టోబర్ 10:**
తనకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్యాంకుల భద్రతా చర్యలపై, దొంగతనాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఎస్సై గోపి అన్నారు. ఈ మేరకు తనకల్లు మండల పరిధిలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా , యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఏపీజీబీ బ్యాంక్ మేనేజర్లకు నోటీసులు అందించారు. బ్యాంకులలో సీసీటీవీ కెమెరాలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో పరిశీలించాలని, భద్రతా సిబ్బందిని నియమించుకోవాలని, అలారం వ్యవస్థలు సక్రమంగా ఉండేలా చూసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ చర్యలు ప్రజాఆస్తితో పాటు బ్యాంకు భద్రత దృష్ట్యా తీసుకుంటున్నామని, అన్ని బ్యాంకులు తగిన భద్రతా చర్యలు చేపట్టి సహకరించాలని ఆయన కోరారు.



బ్యాంకర్లకు నోటీసులు అందిస్తున్న హెడ్ కానిస్టేబుల్




మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లునాయక్

## దివ్యాంగుల్లో ధైర్యం నింపాలి

### వైద్యసేవలతో సకలాంగులుగా మార్చాలి.. సీనియర్ సివిల్ జడ్జి డి.వెంకటేశ్వర్లునాయక్ ..

**హిందూపురం, అక్టోబర్ 10 :**
మానసిక దివ్యాంగుల్లో ధైర్యం నింపి సమాజంలో బతకగలిగే స్థాయికి తీసుకురావాలని సీనియర్ సివిల్ జడ్జి డి వెంకటేశ్వర్లు నాయక్, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ, మానసిక వైద్య నిపుణులు రాజగోపాల్, జీవన పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా స్థాయి ప్రభుత్వాసుపత్రిలో ప్రపంచ మానసిక వికలాంగుల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా మండల న్యాయ సేవాధికారి సంస్థ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి ఏటా అక్టోబర్ 4వ తేదీ నుండి 10వ తేదీ వరకు ప్రపంచ మానసిక వికలాంగ దినోత్సవ వారోత్సవాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రతియేటా ఓ నినాదంతో వారోత్సవాలను నిర్వహిస్తుండగా ఈ ఏడాది మానవత అత్యవసర పరిస్థితుల్లో మానసిక వైద్యం అన్న నినాదంతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. మానసిక వికలాంగుల ఆరోగ్య పరిస్థితులను చక్కబెట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో విభిన్న పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా భయం, చిన్నపాటి విషయానికే మానసిక ఆందోళనకు గురి కావడం, గుండె దడ వంటి లక్షణాలు ఎన్నో విపరీత పరిణామాలకు దారి తీస్తాయన్నారు. ముఖ్యంగా మద్యం, పొగాకు తదితర వాటికి బానిసలు అయిన వారికి తొలుత కౌన్సిలింగ్ ద్వారా మార్పు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని, తర్వాత మందుల వాడకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం హిందూపురం ప్రభుత్వాసుపత్రిలో ప్రత్యేక మానసిక వికలాంగులకు సంబంధించి ప్రత్యేక సదుపాయాలు కూడా ఉన్నాయన్నారు. దీనికి తోడు చట్టంలో కూడా మానసిక వికలాంగుల కోసం ప్రత్యేక హక్కులు కూడా ఉన్నాయని, వాటి పట్ల అవగాహన పెంచుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ మానసిక వికలాంగులందరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా సమాజంలో జీవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీధర్, న్యాయవాదులు శ్రీనివాసరెడ్డి, సంతోషి కుమారి, నవేరా, పవిత్ర, అజయ్, లో క్ అదాలత్ సిబ్బంది హేమావతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

## టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి ..

**పెద్దకడబూరు, అక్టోబర్ 10 :**
విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోను రాణించాలని రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి స్పష్టం చేశారు. శుక్రవారం పెద్దకడబూరు గ్రామంలోని ఏపీ మోడల్ స్కూల్ క్రీడా మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్- 14, అండర్ - 17 విభాగాలలో విద్యార్థులకు మండలస్థాయి పోటీలను ఎంఈవో - 2 రామమూర్తి ఆధ్వర్యంలో రమాకాంతరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కస్తూరి బా గాంధీ బాలికల విద్యాలయం, ఏపీ మోడల్ స్కూల్, రేయిన్ బో ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలన్నారు.


మాట్లాడుతున్న టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి

విద్యార్థులకు వాలీబాల్, యోగా, అథ్లెటిక్స్ వంటి పోటీలను నిర్వహించారు. విద్యార్థులు మండల స్థాయి పోటీల్లో రాణించి తాలూకా, జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలలో కూడా రాణించి పాఠశాలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. అథ్లెటిక్స్ విభాగంలో 100, 200, 400, 800, 1000, 1500 మీటర్ల పరువు పందెంతోపాటు 3 కిలోమీటర్ల పరుగు పందెం నిర్వహించారు. అనంతరం వివిధ విభాగాల్లో రాణించిన మొదటి, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మల్లికార్జున, ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాఘవేంద్ర, ఆయా పాఠశాలల ఫిజికల్ డైరెక్టర్లు స్వర్ణలత, కృష్ణ, సీఆర్పీ లక్ష్మన్న, వ్యాయామ ఉపాధ్యాయులు దుబ్బన్న, ఈరన్న, గోపి, మేడమ్మ, శాంతిరాజు తదితరులు పాల్గొన్నారు.



ఎస్జీఎఫ్ మండలస్థాయి పోటీలను ప్రారంభిస్తున్న టీడీపీ నేత నరవ రమాకాంతరెడ్డి

# పత్తి పొలంలో దొంగలు పడ్డారు..

## రాత్రికిరాత్రి ఎకరాన్నర పొలంలో పత్తి దొంగతనం.. బాధిత రైతు కన్నీరుమున్నీరు..

**కోసిగి, అక్టోబర్ 10:**
ఆరుగాలం రైతులు కష్టపడి పండించిన పత్తి పంటపై దొంగలు కన్నేశారు. రాత్రివేళల్లో దొంగతనాలకు పాల్పడుతూ సొమ్ము చేసుకుంటున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. కోసిగి మండల పరిధిలోని దేవరబెట్టా పొలాల్లో కోసిగి రైతు నాగన్నగేరి కోసిగయ్య పొలంలో ఎకరాన్నరలో వేసిన చేతికొచ్చిన పత్తి పంటను గురువారం రాత్రి గుర్తు తెలియని దొంగలు దొంగలించుకు పోయారు. ఈ విషయాన్ని బాధిత రైతు వివరిస్తూ కన్నీరుమున్నీరుగా విలపించారు. ఒక రోజు ముందు అనగా బుదవారం సాయంత్రం పొలానికి వెళ్లి పత్తి పంటను చూసి ఉదయం పత్తి విడిపించడాని కూలీలను పిలుచుకుని పొలానికి వెళ్లగా పత్తి మొక్కలు ఖాళీగా కనపడంతో అవాక్కయ్యానట్లు కోసిగయ్య తెలిపారు. వెంటనే కోసిగి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కోసిగి మండలంలో ఇళ్లల్లో దొంగతనాలు చేయడమే కాకుండా, పొలాల్లో కూడా దొంగతనాలు జరుగుతుండటంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు త్వరగా దొంగలను గుర్తించి దొంగతనాలు అరికట్టాలని రైతులు కోరుతిన్నారు.


రాత్రికి రాత్రి దొంగలు ఎత్తుకెళ్లిన పత్తి పొలంలో బాధిత రైతు కోసిగయ్య


బాధితునికి రూ. 10 లక్షల మంజూరు పత్రం అందజేస్తున్న టీడీపీ నేత నరవ రమాకాంతరెడ్డి

# తలసేమియా వ్యాధి బాధితునికి రూ. 10 లక్షలు మంజూరుపత్రం అందజేత

**పెద్దకడబూరు, అక్టోబర్ 10 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని దొడ్డిమేకల గ్రామానికి చెందిన బెస్త ఈరన్న కుమారుడు బెస్త రంగనాథ్ తలసేమి వ్యాధితో బాధపడుతున్నాడు. రంగనాథ్ చికిత్స కొరకు కర్నూలు ఎంపీ బస్తిపాటి పంచలింగాల నాగరాజు సిఫారసు టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి సహకారంతో కేంద్ర ప్రభుత్వం తలసేమియా బాల యోజన పథకం ద్వారా రూ. 10 లక్షలు మంజూరు అయ్యాయి. ఇందుకు సంబంధించిన ధృవీకరణ పత్రాన్ని శుక్రవారం పెద్దకడబూరులో టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి బాధితుని తండ్రి బెస్త ఈరన్నకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దొడ్డిమేకల గ్రామ టీడీపీ నాయకులు నరసింహారెడ్డి, నారాయణ రెడ్డి, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహార లోపం నివారించడమే లక్ష్యం

## ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయకుమారి ..

**పెద్దకడబూరు, అక్టోబర్ 10 :**
గర్భిణీలు, బాలింతలు, 0- 5 సంవత్సరాలలోపు పిల్లల్లో పోషకాహార లోపాన్ని తగ్గించమే లక్ష్యంగా పని చేయాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ విజయకుమారి వెల్లడించారు. శుక్రవారం పెద్దకడబూరు మండల పరిధిలోని కంబదహాల్ గ్రామంలో ఐసీడీఎస్ సూపర్ ఆధ్వర్యంలో 8వ రాష్ట్రీయ పోషణ


పౌష్టికాహారం గురించి వివరిస్తున్న సూపర్ వైజర్ విజయకుమారి


ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ విజయకుమారి మాట్లాడుతూ పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలని, తద్వారా రోగ నిరోధక శక్తి లభిస్తుందని స్పష్టం చేశారు. పౌష్టికాహారంతోనే గర్భిణీలు సుఖ ప్రసవం కావడానికి అవకాశం ఉందని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందజేసే పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులు చేతుల శుభ్రంగా కడుగుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

# ఎస్ఎంకేవీ విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

**పెద్దకడబూరు, అక్టోబర్ 10 :**
మంత్రాలయం మండలం విద్యానగర్ గ్రామంలోని ఎస్ఎంకేవీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు 2012 - 13 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు శుక్రవారం క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నతుంబలం గ్రామానికి చెందిన వైసీపీ వాలంటీర్ విభాగం మండల అధ్యక్షులు నరసింహాచారి, పూర్వ విద్యార్థులు కృష్ణంరాజు, రాగప్ప, నాగరాజు, నాయక్ మాట్లాడుతూ మంత్రాలయం మండలం విద్యానగర్ గ్రామంలో దాదాపు 50 మంది ఎస్ఎంకేవీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు తమ సొంత నిధులతో క్రీడా దుస్తులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో కూడా విద్యార్థులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. గ్రామీణ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా ప్రతిభ కనబరచాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వాన్ని, స్నేహబంధాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లక్ష్మీకాంత్, ఉపాధ్యాయ బృందం, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.


పూర్వ విద్యార్థులు విద్యార్థులకు క్రీడాదుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం


మాట్లాడుతున్న టీడీపీ నాయకుడు ముత్తురెడ్డి

# ప్రధాని కర్నూలు పర్యటన విజయవంతం చేయండి

**కోసిగి, అక్టోబర్ 10:**
ఈ నెల 16 తేదీన మన ప్రధానమంత్రి నరేంద్రమోదీ కర్నూల్ పర్యటన ను విజయ వంతం చేయాలని కోసిగి మండలం తెలుగుదేశం నాయకులు ముత్తురెడ్డి ,రామిరెడ్డి, నర్సారెడ్డి, ఎంపిడిఓ ఈశ్వరయ్య స్వామిలు పిలుపునిచ్చారు. ఈ మేరకు కోసిగి పంచాయతి కార్యాలయంలో అధికారులతోను, టీడీపీ నాయకులతోను సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి నేతృత్వంలో మంత్రాలయం నియోజకవర్గం నుండి భారీగా కర్నూలు సభ కు తరలివెళ్లేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు. ప్రభుత్వం కేటాయించిన బస్సుల్లో సకాలంలో అంటే మూడు గంటల ముందు సభా ప్రాంగణం కు చేరుకొనవలసి ఉంటుందన్నారు. పొదుపు మహిళలకు, ఉపాధిహామీ శ్రామికులకు బస్సులు కేటాయించడం జరిగిందని. ఒక్కో బస్సుకు ఇద్దరిని ఇంచార్జి గా ఏర్పాటు చేస్తామని, సభకు బస్సుల్లో వెళ్ళేవారికి ఆహారం అన్ని ఏర్పాట్లు ప్రభుత్వం తరపున అందిస్తామన్నారు. ఇందులో అధికారులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



కోటి సంతకాల సేకరణ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న వై ప్రదీప్ రెడ్డి కౌతాళం మండలం అధ్యక్షులు దేశాయ్ ప్రహ్లోద ఆచారి

# జిఎస్టి తగ్గింపుతో ప్రజలకు ఎంతోమేలు

**కోసిగి, అక్టోబర్ 10:**
కూటమి ప్రభుత్వం తగ్గించిన జిఎస్టీ తో ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని కోసిగి మండలం ఎంపిడిఓ ఈశ్వరయ్య స్వామి టీడీపీ నాయకులు ముత్తురెడ్డి, రామిరెడ్డి, నర్సారెడ్డి అన్నారు. శుక్రవారం నాడు కోసిగి పంచాయతీ కార్యాలయంలో ఎలక్ట్రానిక్ వస్తువుల జిఎస్టీ తగ్గింపు మేలా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాన్య ప్రజలకు మేలు జరిగేలా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ప్రతి ఎలక్ట్రానిక్ షాపు యజమాని ఏ వస్తువుపై ఎంత జీఎస్టీ తగ్గిందో ప్రజలకు తెలిసేవిదంగా షాపు ముందు ధరలను సూచించే విదంగా ధరల పట్టికను డిస్ ప్లే చేయాలన్నారు. అలాగే ప్రధాన కూడల్లో సైతం జిఎస్టి తగ్గింపుపై ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే కోసిగిలోని ఎలక్ట్రానిక్ వస్తువులు అమ్మే షాపు యాజమానులకు సైతం కూడా జిఎస్టీ తగ్గింపుపై అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో వెలుగు ఏపిఎం సూర్య ప్రకాష్, సిబ్బంది, టీడీపీ నాయకులు జ్ఞానేశ్, వక్రాని వెంకటేసులు, మాణిక్యారాజు, సచివాలయం సిబ్బంది, వ్యాపారులు పాల్గొన్నారు.


జిఎస్టి తగ్గింపుపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన దృశ్యం


జిఎస్టి తగ్గింపుపై ఎలక్ట్రానిక్ వస్తువుల మేళా నిర్వహించిన దృశ్యం

# కోటి సంతకాల సేకరణ పోస్టర్ ఆవిష్కరణ

**కౌతాళం, అక్టోబర్ 10:**
ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు పట్టణంలోని భీమ నిలయంలో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రజా ఉద్యమం కోటి సంతకాల సేకరణ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు సీతారామిరెడ్డి , వైస్సార్సీపీ నేత ప్రదీప్ రెడ్డి , పురుషోత్తం రెడ్డి, ఎమ్మెల్యే పిఏ వెంకటరామిరెడ్డి, విశ్వనాథ్ రెడ్డి , రామ్మోహన్ రెడ్డి , కౌతాళం మండలం అధ్యక్షులు దేశాయ్ ప్రహ్లద్ ఆచారి, ఎంపీటీసీ బుజ్జి స్వామి, మబుసబ్ గౌతమ్ , మాదిరి మూకన్న జైపాల్ వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చలో కర్నూలుకి బయలుదేరిన ఎమ్మెల్యే పిఏ వెంకటరామిరెడ్డి దేశాయ్ ప్రహల్లాద ఆచారి ఎంపీటీసీ బుజ్జి మబుసబ్


పిడుగుపడి మృతి చెందిన దువ్వు. సిమ్మయ్య

# పిడుగుపాటుకు వ్యక్తి మృతి

**హిరమండలం, అక్టోబర్ 10:**
హిరమండలం మండలం పింద్రువాడ కాలనీకి చెందిన దువ్వు. సిమ్మయ్య(72) శుక్రవారం పిడుగుపాటుకు మృతి చెందారు. కుటుంబీకులు, స్థానికులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. సిమ్మయ్య, తన చిన్న కుమారుడిని వెంట తీసుకుని గొర్రెలు, మేకలను గ్రామ సమీపంలోని వరి కోత చేపట్టిన పొలంకు మేతకు తీసుకు వెళ్లారు. ఈ సమయంలో పడిన పిడుగుపాటు సిమ్మయ్య అక్కడిక్కడే మృతి చెందగా, కుమారుడు ప్రమాదం నుండి బయట పడ్డారు. మృతిడికి భార్య అనుసూయమ్మ, ఇద్దరు కుమారులు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పాతపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



## కౌతాళం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

# మధ్యాహ్న భోజనం పరిశీలన

**కౌతాళం, అక్టోబర్ 10:**
కౌతాళం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనాన్ని అఖిల భారత విద్యార్థి సమైఖ్య నాయకులు తనిఖీ చేశారు. విద్యార్థులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు భోజనాన్ని పరిశీలించారు. భోజనం మాత్రం మెనూ ప్రకారం లేదని అన్నారు. ముందు ముందు జరిగేతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కె. హనుమేష్, మండల కార్యదర్శి సాయి వర్మ, జిల్లా కార్యవర్గ సభ్యులు బి. గురుబసవరాజు మరియు తాలూకా సభ్యులు మహేష్, మంజునాథ్, నాయకులు శివ, రవి, శివశంకర్,గొట్టయ్య విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థుల భోజనాన్ని పరిశీలిస్తున్న ఎఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి సాయి వర్మ



మాట్లాడుతున్న ఎఐఎస్ఎఫ్ విద్యార్థులు

# భారీ వర్షాలకు కూలిన మట్టి ఇళ్లు

**పెద్దకడబూరు, అక్టోబర్ 10 :**
ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామంలో కురువ తిక్కయ్య మట్టి ఇల్లు శుక్రవారం నేలమట్టమయింది. ఇంటి మిద్దె కూలిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. మట్టి ఇల్లు కూలిపోవడంతో కురువ తిక్కయ్య కుటుంబం వీధిన పడింది. కూటమి ప్రభుత్వం స్పందించి భారీ వర్షాలకు మట్టి ఇల్లు కూలిపోయిన బాధిత తిక్కయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.




భారీ వర్షాలకు మట్టి ఇల్లు కూలిపోయిన దృశ్యం
కూలిన ఇంటిలో కురువ తిక్కయ్య

# హైబ్రీడ్ విత్తన కంపెనీల నుండి రైతులు అగ్రిమెంట్లు తీసుకోవాలి

**ఏవో అమర్నాథ్ రెడ్డి..**

**దువ్వూరు, అక్టోబర్ 10:**



దువ్వూరు మండలంలో రబీ సీజన్లో రైతులు సాగు చేసేజొన్న, మొక్కజొన్న, సజ్జ పంటలు రైతులు అగ్రిమెంట్ తప్పనిసరిగా తీసుకొని పంటలు వేయాలని వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి తెలియజేశారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడుతూ ప్రస్తుతం రబీ సీజన్‌కు గాను మండలంలోని సీడ్ జొన్న, మొక్కజొన్న,సజ్జ రైతులు విత్తనోత్పత్తి కింద సాగు చేస్తే తప్పకుండా ఆయా కంపెనీల నుంచి అగ్రిమెంట్ తీసుకోవలెను, అగ్రిమెంట్ తీసుకోవడం వలన సంబంధిత కంపెనీ యొక్క పంట ఆశించిన మేరకు దిగుబడులు రాకపోతే చట్టరీత్యా రైతుకు కంపెనీ పైన చట్టరీత్యా చర్యలకు అర్హత ఉంటుందని తెలిపారు. కావున రైతులు కంపెనీవారిని, ఆర్గనైజర్ లను, సబ్ ఆర్గనైజర్ లను రైతులు అగ్రిమెంటు తప్పక అడిగి తీసుకొని పంట సాగు చేయాలని రైతులకు వ్యవసాయ అధికారి సూచించారు.అయితే వ్యవసాయ అధికారుల మాటలను అటు రైతులు గాని ఇటు కంపెనీ ఆర్గనైజర్లు, సబ్ ఆర్గనైజర్లు, అగ్రిమెంట్లపై ఏవిధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే.

# సంక్షేమం సీఎం చంద్రబాబుతోనే సాధ్యం

**డీసీసీబీ చైర్మన్ మంచూరు ..**

**బద్వేల్ అక్టోబర్ 10:**



అభివృద్ధి, సంక్షేమం సీఎం చంద్రబాబుతోనే సాధ్యమని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం బద్వేల్ పట్టణం ఎన్జీవో కాలనీ నూతన మంచూరు నివాసంలోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడన్నారు. హామీ ఇస్తే నెరవేర్చటం ఆయన నైజమని నిరూపించారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా సంవత్సరంన్నర కాలంలోనే మూడు వంతులు పూర్తి చేసిన ఘనత చంద్రబాబుదన్నారు. పేద, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం చంద్రబాబు ఎన్నో పథకాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త (ఇంచార్జ్) యువ నాయకుడు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ తనయుడు రితిష్ రెడ్డిఆధ్వర్యంలో గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గం అభివృద్ధి బాటలో పరుగులు పెడుతుందన్నారు. నిస్వార్థ రాజకీయాలతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త రితీష్ రెడ్డి అహర్నిశలు కృషి చేయడం సంతోషకరమన్నారు. కోట్లాది రూపాయలు నిధులను తెప్పించి పట్టణాన్ని తీర్చిదిద్దుతున్న ఘనత ఆయనకే దక్కిందన్నారు. వెనుకబడిన బద్వేల్ ప్రాంత రైతాంగం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న తెలుగు గంగ కాలువలకు అన్ని అనుమతులు సాధించటంతో పాటు, లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణానికి నిధులు తెప్పించి ప్రజల మన్ననలు పొందడం గొప్ప విషయమన్నారు. ఈ సమావేశంలో అట్లూరు మండల క్రియాశీల నాయకులు ఆరవ శ్రీనివాసులురెడ్డి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీఎస్టీ పన్నుల తగ్గింపుతో మందులపై కూడా ఆదా

**ప్రజలకు అవగాహన కల్పించాలి..**
**తహసిల్దార్ అనిల్ కుమార్..**
**టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున..**

**బెళుగుప్ప, అక్టోబర్ 10:**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించిన జిఎస్టి మెడికల్ షాపులలోనూ వర్తిస్తుందని, జీఎస్టీ పన్నును తగ్గించి మందులను ప్రజలకు అమ్మాలని తహసిల్దార్ అనిల్ కుమార్, టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున మెడికల్ షాప్ యజమానులకు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రమైన బెళుగుప్ప లోని శివ శంకర్ మెడికల్ షాపును తహసిల్దార్ అనిల్ కుమార్, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఇతర రెవెన్యూ అధికారులు జీఎస్టీ పన్ను తగ్గింపుతో మందులను ప్రజలకు అమ్ముతున్నారా..? లేదా..? అన్నదానిపై పరిశీలించారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తగ్గించిన జిఎస్టి స్లాబ్ రేట్లతో ప్రతి కుటుంబానికి, ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందని దీనిపైన సీఎం చంద్రబాబు, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్లు వివిధ రకాల షాపులను తనిఖీ చేస్తూ, వివిధ వస్తువులపై జిఎస్టి పన్నుల



బెళుగుప్ప మెడికల్ షాప్‌లో జీఎస్టీ పన్నులు తగ్గింపు ప్రయత్నం పరిశీలిస్తున్న తహసిల్దార్ అనిల్ కుమార్, టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున ఇతర అధికారులు



జీఎస్టీ తగ్గింపుపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున

తగ్గింపుతో ప్రజలకు అమ్ముతున్నారా లేదా అన్నదానిపై పరిశీలన చేస్తున్నారన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పేరుతో దేశం మొత్తం మీద రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సామాన్యుడు కుటుంబ భారాన్ని కుటుంబ ఖర్చులను తగ్గించే రకంగా ప్రతి వస్తువు మీద కూడా పన్నులను తగ్గించడం జరిగిందన్నారు. వివిధ రకాల వస్తువులపై నే కాకుండా మెడికల్ షాపులలో మందులు తదితరల వాటిపై కూడా రేట్లను తగ్గించారన్నారు. కావున మెడికల్ షాప్ యజమానులు జీఎస్టీ తగ్గించిన రేట్లతో ప్రజలకు మందులను అందివ్వాలి ప్రజలకు మందులను అందివ్వాలన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబుకు జీఎస్టీ పన్నులతో తగ్గింపు ఆదాతో కృతజ్ఞతలు తెలుపుతున్నారన్నారు. అనంతరం సూపర్ జీఎస్టీ –సూపర్ సేవింగ్స్ వైద్య పరికరాలు మందులపై జిఎస్టి రేట్లు మరియు ఆదా వివరాల పట్టికను ప్రజలకు కనిపించే విధంగా ఏర్పాటు చేయాలని తహసిల్దార్ అనిల్ కుమార్, టీడీపీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున మెడికల్ షాపుల యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనిల్ కుమార్, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఆర్ ఐ నగేష్ తదితరులు పాల్గొన్నారు..





సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో నాగేశ్వరరావు శాస్త్రి. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

# ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం

**రొళ్ల, ఆగష్టు 10 :**

స్థానిక లక్ష్మీనరసింహాస్వామి కమ్యూనిటీ భవనంలో శుక్రవారం కలెక్టర్, పీడీ ఆదేశాల మేరకు సీడీపీఓ నాగమల్లేశ్వరి, సూపర్ వైసర్ లీలావతి ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం ఘనంగా జరిపారు. ముఖ్య అతిథి గా మండలం స్పెషల్ ఆఫీసర్ శివన్నారాయణ రెడ్డి, ఎం ఇ ఓ శ్రీధర్ , ఎంపీడీఓ నాగేశ్వరావు , ఆర్ డి టి ఎ టి ఎల్ ఓబులేసు, ప్రధానోపాధ్యాయులు లు హాజరైనారు. పురావీధుల గుండా ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేసారు. స్కూల్ పిల్లలకు పూలు ఇచ్చి ఆహ్వానం పలికారు. అన్ని హైస్కూల్ లోను 8 న క్విజ్ పోటీలు నిర్వహించారు ఇందులో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానంచేశారు. అంగన్వాడీ టీచర్స్ స్కూల్ పిల్లలు పిల్లలు తల్లిదండ్రులు, ఆయాలు హాజరైనారు, పోషన్ మహా కార్యక్రమంలో భాగంగా ఎగ్జిబిషన్‌ను ప్రదర్శించారు.



విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేస్తున్న అధికారులు. ప్రదర్శన లో ఉంచిన పోషణ ఆహార పదార్థాలు



వివరాలు వెల్లడిస్తున్న టూ టౌన్ సిఐ సదాశివయ్య

# మట్కా బీటర్ల అరెస్ట్

**6 సెల్‌ఫోన్లు, రూ.10,170 నగదు స్వాధీనం..**

**ప్రొద్దుటూరు, అక్టోబర్ 10,:**

టూ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో శుక్రవారం మట్కా బీటర్లను అరెస్టు చేసినట్లు టూ టౌన్ సిఐ సదాశివయ్య తెలిపారు. ఈ విషయమై ఆయన మాట్లాడుతూ తనకు రాబడిన సమాచారం మేరకు శ్రీనివాస నగర్ కు చెందిన షేక్ గఫ్ఫార్ అలియాస్ గన్నా తన ఇంటి ముందు మట్కా జూదం ఆడుతూ మరియు మట్కా చీటీలను షేక్ కరీముల్ల, షేక్ నాయబ్, రఘు, సన్న ముత్యాలు, పొట్టిపాడు నీలాధర్, సయ్యద్ ఖాజా, సుబ్బయ్య అనువారి వద్ద షేక్ గఫ్ఫార్ అలియాస్ గన్నా అను మట్కా నిర్వాహకునికి సహకారం చేస్తున్నందుకు అందరినీ అరెస్టు చేసి వారి వద్ద ఉన్న మట్కా చీటీలను, 6 సెల్ ఫోన్ లను మరియు రూ: 10,170/- స్వాధీన పరచుకొని వారిపై కేసు నమోదు చేయడమైనదని వివరించారు. షేక్ గఫార్ అలియాస్ గన్నా అనునతను పాత నేరస్థుడన్నారు. మట్కా జూదం మరియు గ్యాంబ్లింగ్, క్రికెట్ బెట్టింగ్ వంటి అసాంఘిక నేరాలను అదుపు చేయాలంటే కచ్చితంగా ప్రజల యొక్క సహకారం ఉండాలని, కావున ప్రజలు అసాంఘిక కార్యకలాపాలు చేస్తున్న వ్యక్తుల గురించి సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం అందించిన వారి పేరును గాని, చిరునామా గానీ పేర్లు గానీ గోప్యంగా వుంచుతామని వివరించారు.



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

# దోమల నివారణ చర్యలు తీసుకోండి

**తొట్టిగారి పల్లె వైద్య అధికారి సౌమ్య..**

**బద్వేల్, అక్టోబర్ 10:**

దోమలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలని తొట్టిగారిపల్లె వైద్యఅధికారి సౌమ్య అన్నారు. మండలంలోని తొట్టిగారి పల్లె వనంపుల సచివాలయం పరిధిలోని నందిపల్లె , టీజీపల్లిలో శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమం జరిగింది. దోమలను పూర్తిగా నివారించాలంటూ నినాదాలు చేస్తూ, ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, దోమ కాటు వలన మలేరియా, ఫైలేరియా డెంగ్యూ, చికెన్ గున్యా, జ్వరాలు వస్తాయన్నారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి టి నరసింహారెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి వెంగయ్యలు మాట్లాడుతూ, ప్రతి శుక్రవారం ఇంటింటిలో నిల్వ ఉన్న నీటిని పారవేయాలన్నారు. దోమల నియంత్రణను ప్రజల సహకారంతో అదుపు చేయాలన్నారు. దోమ పుట్టకూడదు, కుట్టకూడదన్నారు. లార్వాను పూర్తిగా నివారిస్తే దోమలను పూర్తిగా అరికట్టవచ్చు అన్నారు. ప్రతి ఒక్కరూ దోమతెరలను తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ చంద్రావతి, సూపర్వైజర్ వెంకటమ్మ, ప్రసాద్, సిహెచ్‌ఓ జోష్నా, హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు,టీబీ సీనియర్ టెక్నీషియన్ బ్రహ్మానందరెడ్డి, ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో వైఎస్సార్సీపీ కార్యకర్త మృతి

**నియోజకవర్గ వైఎస్ఆర్సిపి అదనపు సమన్వయకర్త విశ్వనాథ రెడ్డి పరామర్శ..**

**బద్వేల్ అక్టోబర్ 10 :**



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న నల్లేరు

వైఎస్సార్సీపీ ముఖ్యకార్యకర్త కల్లూరి కృష్ణమ్మగారి రమణారెడ్డి అనారోగ్యంతో మృతి చెందారు. శ్రీ అవధూత కాశి నాయన మండలం బాలాయపల్లి గ్రామానికి చెందిన కల్లూరి రమణారెడ్డి మరణవార్త తెలుసుకున్న వెంటనే వైఎస్సార్సీపీ బద్వేల్ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి హుటాహుటిన బాలాయపల్లి గ్రామానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు. మృతుని భార్యను కుటుంబ సభ్యులను ఓదార్చారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. నల్లేరు విశ్వనాథరెడ్డి వెంట శ్రీ అవధూత కాశి నాయన మండలం వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



కుటుంబసభ్యులను ఓదారుస్తున్న నల్లేరు విశ్వనాథరెడ్డి



మాట్లాడుతున్న ఎంపీటీసీ సభ్యులు

# కొత్తపాలక వర్గం ఎన్నికయ్యేంత వరకు బిల్లులు నిలుపుదల చేయండి

**మండల సమావేశంలో సభ్యులు డిమాండ్..**

**రొళ్ల, అక్టోబర్ 10 :**

తాము అవిశ్వాస తీర్మాణానికి అధికారులకు వినతిపత్రం అందించినందున కొత్తపాలక వర్గాన్ని ఎన్నుకునేంత వరకు బిల్లులు చెల్లింపులు చేయడం గానీ, పనులు చేపట్టకుండా నిలుపుదల చేయాలని ఎంపీటీసీలు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీపీ కవిత విజయ రంగే గౌడ్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎనిమిది మంది ఎంపీటీసీ సభ్యులు తమకు నాలుగు సంవత్సరాల కాలంలో కనీస గౌరవం లేకుండా చేశారని గ్రామాల్లో తమకు తెలియకుండా ఇతరులకు పనులు కేటాయించి తమకు తీరని అన్యాయం చేశారని మండిపడ్డారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ పై వాగ్వాదానికి దిగారు. సర్వసభ్య సమావేశానికి హాజరైన సభ్యులు మొదట్లోనే మినిట్స్ పుస్తకం లో సంతకాలు చేశారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ తాము చేసిన పనులకు బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. పంచాయతీ ఖాతాలోకి నిధులు జమా అయిన తమకు చెల్లించకుండా జాప్యం చేస్తే తన పరిస్థితి ఏంటని అధికారులను ప్రశ్నించారు. వారం రోజుల్లో బిల్లులు చెల్లింపు చేయడానికి చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో నాగేశ్వర శాస్త్రి సర్పంచులకు తెలియజేశారు. తదనంతరం కొద్దిసేపటికి ఎంపీటీసీ సభ్యులు అక్కడి నుంచి సమావేశం నుంచి బయటికి వెళ్లారు. ఈ సందర్భంగా ఎంపీపీ కవిత విజయ రంగే గౌడ్, వైస్ ఎంపీపీ నాగరాజు ఎంపీడీవో నాగేశ్వర శాస్త్రి పై మండిపడ్డారు. సమావేశం ముగింపు సమయంలో సభ్యుల నుంచి సంతకాలు తీసుకోవాల్సి ఉండగా మొదట్లోనే ఎలా తీసుకుంటారు అని ప్రశ్నించారు. సర్వసభ్య సమావేశం ప్రారంభమైన కొద్దిసేపటికే చట్టపరంగా సభ్యులు అధికారులు నుంచి సంతకాలు తీసుకోవాలని ఎంపీడీవో నాగేశ్వర శాస్త్రి తెలిపారు. అనంతరం ప్రారంభంలోనే సమావేశం జరగకుండా అక్కడి నుంచి అధికారులు,సభ్యులు, వెళ్లిపోయారు. మినిట్స్ పుస్తకాలను ఎంపీపీ తన వెంట తీసుకోవడం పట్ల తీవ్ర అభ్యంతరం తెలిపారు. ప్రభుత్వ కార్యాలయంలో ఉండాల్సిన పుస్తకాలను తన వెంట తీసుకుపోవడం ఏ మాత్రం సరికాదని ఎంపిటిసి సభ్యులు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కవిత విజయరంగే గౌడ్, సింగిల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, ఏపీఐఐసీ డైరెక్టర్ రామకృష్ణ, ఎంపీడీవో నాగేశ్వర శాస్త్రి, ఈ ఓ ఆర్ డి శ్రీనాథ్, ఏవో వెంకట బ్రహ్మం, ఎం ఈ ఓ శ్రీధర్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఫిష్ మాల్ట్ తొలగించవద్దు

**కమిషనర్‌కు వినతి..**

**అనంతపురం రూరల్, అక్టోబర్ 10:**

ఫిష్ మాల్ట్ తొలగించవద్దని కమిషనర్‌కు పలు పార్టీల నాయకులు, బెస్త సంఘం నాయకులు వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం"ఫిష్ ఆంధ్ర ఫిట్ ఆంధ్ర" ప్రోగ్రామ్ క్రింద బెస్త శరత్‌కు అనంతపురం నగరం సిరికల్చర్ ఆఫీస్ వద్ద చేపలు అమ్ముకోవడానికి తాత్కాలికంగా నగర పాలిక స్థలం కేటాయించిందదన్నారు. మాల్టు ఏర్పాటుకు 7లక్షల రూపాయలు ఖర్చు పెట్టారన్నారు. ఈ స్థలంపై కన్నేసిన రాయల్ కొండయ్య పబ్లిక్‌కు ఇబ్బందిగా ఉన్న కారణంగా తొలగించాలని కలెక్టర్‌ని పక్కదారి పట్టించే విధంగా, ప్రజాస్పందనలో నకిలీ అర్జీ పెట్టడం వల్ల సంబంధిత నగరపాలక సిబ్బంది పోలీసుల సహకారంతో తొలగించడానికి వచ్చారన్నారు. దీంతో బెస్త శరత్ కు మద్దతుగా వివిధ రాజకీయ పార్టీలు, బెస్త సేవా సంఘం నిలిచారన్నారు. సమయం కావాలని కోరగా పోలీసులు సహకరించి తాత్కాలికంగా ఆపివేశారన్నారు. అనంతపురం నగర కమిషనర్‌ని శుక్రవారం కలిసి పేదవాడైన శరత్ కడుపు కొట్టవద్దని కోరారు. భవిష్యత్తులో నగరపాలిక సదరు స్థలంలో ఏదైనాఅభివృద్ధి,చేయాలనుకున్నప్పుడు తొలగించుకుంటామని, పబ్లిక్‌కు ఎటువంటి అంతరాయం కలుగజేయమని సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పేదలకు సహాయం చేయడమే తమ ధ్యేయమని, పబ్లిక్ నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు చర్యలు తీసుకోవాల్సి వస్తుందని వివరించారు. విషయాన్ని కలెక్టర్ గ్రీయన్స్‌కు తెలియజేస్తామని కమిషనర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు, బెస్త సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు కేవీ రమణ, సిపిఐ నాయకులు రమణ, తెలుగుదేశం పార్టీ నాయకులు చేపలహరి, శింగనమల రమేష్, వైసిపి నాయకులు ఓబిరెడ్డి, రాజారెడ్డి, బెస్త సేవా సంఘం నాయకులు గంగప్ప, నాగేంద్ర, హరినాథ్, సురేష్, శ్రీనివాసులు, శంకర్, వెంకీ తదితరులు పాల్గొన్నారు.



కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న బెస్త సేవా సంఘం నాయకులు

# దువ్వూరులో ఆధునిక వసతులతో బస్ షెల్టర్ ఏర్పాటు

**మండల ప్రజల హర్షం ..**

**దువ్వూరు, అక్టోబర్ 10:**

మండల కేంద్రమైన దువ్వూరులో బస్టాండ్ నిర్మించాలని ఎన్నోసార్లు సంవత్సరాల కోద్ది ప్రభుత్వ అధికారులు , రాజకీయ నాయకుల దృష్టికి, ప్రజలు తీసుకువెళ్లారు. అయితే బస్టాండ్ సమస్య దువ్వూరు మండలం వాసులకు కళ గానే మిగిలింది. బస్టాండ్ నెరవేరక పోవడంతో ప్రస్తుతం బస్ షెల్టర్ నిర్మాణం పూర్తి చేసుకుంది. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కృషితో స్థానిక మూడు రోడ్ల కూడలిలో బస్ షెల్టర్ నిర్మాణాన్ని పూర్తి చేశారు. ఈ షెల్టర్ వల్ల మైదుకూరు నుండి ఆళ్లగడ్డకు పోవు ఆర్టీసీ బస్సులు అలాగే ప్రొద్దుటూరు బస్సులు కూడా ఆగేందుకు ఏర్పాటు చేశారు. బస్ షెల్టర్ నందు ప్రయాణికులకు అవసరమైన ఫ్యాన్లు, కుర్చీలు, అలాగే మంచినీటి సదుపాయం,సెల్‌ఫోన్ కు ఛార్జింగ్ సదుపాయం కూడా కల్పించారు. వచ్చే వారంలో శాసనసభ్యులు పుట్టా ధాకర్ యాదవ్ చేతుల మీదుగా దీనిని ప్రారంభించేందుకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. అలాగే త్వరలో మరుగుదొడ్లు కూడా ఏర్పాటు చేయుటకు స్థల పరిశీలన కూడా చేశారు. ఏది ఏమైనా ఏండ్ల తరబడి ఎదురుచూస్తున్న బస్టాండ్ నిర్మాణం ఏర్పాటు అయినందుకు మండల ప్రజలు వర్షం వ్యక్తం చేస్తున్నారు





ఆధునిక వసతులతో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న బస్ షెల్టర్



సీఎం చంద్రబాబు నాయుడికి ఉదయగిరి ఉడ్ కట్లరీని బహూకరించిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా

## ఉదయగిరి వుడ్ కట్లరీ కళానైపుణ్యాన్ని ప్రోత్సహించండి

### కలెక్టర్ హిమాన్షు శుక్లాకు సూచించిన సీఎం..

**నెల్లూరు, అక్టోబర్10 :**
"చాలా బాగుంది... ఉదయగిరి వుడ్ కట్లరీని ప్రోత్సహించండి..జిల్లాకు మంచి గుర్తింపు వస్తుంది" అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాకు సూచించారు. శుక్రవారం వెంకటాచలం మండలం ఈదగాలి గ్రామంలో నందగోకులం లైఫ్‌స్కూల్,నంది పవర్‌బుల్ ప్రాజెక్టు, విశ్వసముద్ర బయో ఎనర్జీ ఈథనాల్ ప్రాజెక్టులను ప్రారంభించిన సందర్భంగా, హెలిప్యాడ్ వద్ద ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి స్వాగతం పలుకుతూ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఉదయగిరి ఉడ్ కట్లరీని బహుకరించగా సీఎం చాలా బాగుందని కితాబిచ్చారు. సంప్రదాయ చెక్క పనిని ఆధునిక రూపంలో తీర్చిదిద్దుతూ తయారు చేసే ఈ చెక్క కట్లరీలు స్పూన్లు, ఫోర్కులు,కత్తులు,బౌల్స్,వంట సామాన్లు,డెకరేటివ్ వస్తువులు అందం, నాణ్యతలో ప్రత్యేకమైనవిగా దేశవ్యాప్తంగా మంచి గుర్తింపుపొందాయి. సుమారు 150 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ కళ ఇప్పుడు ఉదయగిరి ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపునిచ్చింది. ప్రతి వస్తువు జాగ్రత్తగా చేతిపనితో,నాణ్యమైన పరికరాలతో రూపొందించ బడుతుంది. తరతరాలుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయ కళను నేటి తరం కళాకారులు ఆధునిక డిమాండ్‌కి అనుగుణంగా పునరుద్ధరిస్తూ, వారికి ప్రోత్సాహం అందించాలని సీఎం చంద్రబాబు జిల్లా కలెక్టర్‌కు సూచించారు.జిల్లాలో హస్తకళలను, కళాకారులను ప్రోత్సహించడం వలన కళాకారుల జీవన ప్రమాణాలు మెరుగుపడి వారి ఆర్థిక పరిస్థితి మారుతుందని, జిల్లాలో స్వయం ఉపాధికి అవకాశాలు మెరుగుపడి ఆర్థికంగా అభివృద్ధి సాధ్యమవుతుందని సీఎం సూచించారు.



క్రీడాకారులకు కిట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

## క్రీడల్లో రాణించి నియోజకవర్గానికి మంచి పేరు తేవాలి

### యువతకు ప్రోత్సాహకంగా క్రికెట్ కిట్ల అందజేత ..
### ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ..

**నెల్లూరు, అక్టోబర్ 10 :**
యువతను క్రీడల్లో ప్రోత్సహించే ఉద్దేశంతో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడా కిట్లను అందజేస్తున్నట్లు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలిపారు. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విపిఆర్ వికాస్ కార్యక్రమంలో భాగంగా కోవూరు మండలం పడుగుపాడు బిట్-1, బిట్-2లకు సంబంధించిన యువకులకు 15 క్రికెట్ కిట్లను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి క్రీడాకారులను ప్రోత్సహించడంలో ఎప్పుడూ ముందుంటారని, ఆయన ప్రోత్సాహంతో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విపిఆర్ వికాస్ పేరుతో యువతకు కిట్లు అందజేయడం సంతోషంగా ఉందన్నారు.యువత క్రీడల్లో రాణిస్తే తాము ఎంతో సంతోషిస్తామని వెల్లడించారు. యువత క్రీడల్లో రాణిస్తూ అటు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం పొందాలన్నారు. యువతను ప్రోత్సహించేందుకు ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పెన్నా డెల్టా ఛైర్మెన్ జెట్టి రాజగోపాలరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కొల్లారెడ్డిసుధాకర్, టిడిపి నాయకులు జెట్టి మదన్ రెడ్డి పడుగుపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు రమేష్ మరియు కరేటి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## 12వ మహాసభలను జయప్రదం చేయండి

*2000 మందితో ర్యాలీ ..*
*ఎస్ ఎల్ వి లేఅవుట్లో భారీ బహిరంగ సభ ..*
*సిపిఎం మండల కార్యదర్శి ఈపూర్ లక్ష్మయ్య ..*

**నెల్లూరు, అక్టోబర్ 10 :**
తోటపల్లి గూడూరు మండలంలోని నరుకూరు వాణి మహల్‌లో ఈనెల 11, 12 తేదీల్లో 12వ మహాసభలు నిర్వహిస్తున్నామని, బుధవారం సిపిఎం మండల కార్యదర్శి ఈపూరు లక్ష్మయ్య, సిఐటియు మండల కార్యదర్శి మారిపోయిన రాజా తెలిపారు.నరుకూరు వాణి మహల్ నందు మధ్యాహ్నం సమావేశాలు జరుగుతాయని తెలిపారు.మధ్యాహ్నం మూడు గంటలకు నరుకూరు అంబేద్కర్ విగ్రహం నుండి భారీ ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు.ర్యాలీ అనంతరం ఎస్ ఎల్ వి లేబర్టో భారీ బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి కళాకారులు రెండవ రోజు నరుకూరు నుంచి పేడూరు,కృష్ణారెడ్డి గ్రామాల మీదుగా తోటపల్లి గూడూరు, ఈదురు వరకు అన్ని గ్రామాలలో ప్రచారం చేస్తామని తెలిపారు. ముఖ్యంగా భూ పోరాట కార్మికులు,ఆటో కార్మికులు, అంగని వాడి వర్కర్స్, మధ్యాహ్నం భోజనం కార్మికులు,గుడ్ సెట్స్,ముఠా వర్కర్ యూనియన్లు, హమాలీలు,భవన కార్మికులు,పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి గండవరపు శేషయ్య, ప్రజానాట్యమండలి డప్పు కళాకారులు, మండల కమిటీ సభ్యులు రాజయ్య, చిన్నబయ్య, ప్రభావతమ్మ,బండి శౌరి, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి గండవరపు శేషయ్య

## ఉచిత రక్త పరీక్షలు సద్వినియోగం చేసుకోండి

**రామకుప్పం,అక్టోబర్ 10:**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన ఉచిత రక్త పరీక్షలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సులోచన గురప్ప పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఉన్సిగానిపల్లి పంచాయతీలో రక్త పరీక్షల శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రక్తపరీక్షలు చేసుకొనేవారు ఉదయం పరకడుపున ఏడు నుంచి తొమ్మిది వరకు పరీక్షించుకోవాలన్నారు. శిబిరంలో షుగర్, లివర్ ప్రొఫైల్, కిడ్నీ, కొలెస్ట్రాల్, సి బి సి తదితర వాటిని పరీక్షించి ఫలితాలు ఇవ్వనున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు రామ్మూర్తి, జయశంకర్, మనేష్, హెల్త్ అసిస్టెంట్ బాలు, పుష్పజ్యోతి, క్లోరి, సరస్వతమ్మ ,ప్రేమ, లీలమ్మ , షణ్ముగం, లోకేష్, భారతమ్మ పాల్గొన్నారు.



రక్త పరీక్షలపై కరపత్రాలుతో అవగాహన కల్పిస్తున్న నేతలు, ప్రజలు

# చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండడం ఆంధ్రుల అదృష్టం

### అనారోగ్య పీడితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఓ వరం..
### 16 నెలల్లో సీఎంఆర్ఎఫ్ ద్వారా 387 మందికి 4 కోట్ల 44 లక్షల సహాయం..
### నెల్లూరు పార్లమెంట్ పరిధిలో 40 మందికి కోటి చెక్కులు పంపిణీ..
### ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి..

**నెల్లూరు, అక్టోబర్ 10 :**
పరిపాలనా దక్షత కల్గిన చంద్రబాబు నాయుడు పాలనలో ఆంధ్రప్రదేశ్ ప్రగతి పథంలో దూసుకుపోతుందన్నారని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. నెల్లూరు నగరం మాగుంట లేఔట్ లోని విపిఆర్ నివాసంలో కోవూరు నియోజకవర్గం మరియు నెల్లూరు పార్లమెంట్ పరిధిలోని 36 మంది అనారోగ్య పీడితులకు 48 లక్షల 47 వేలు విలువ చేసే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రిగా 15 ఏళ్ళు పూర్తి చేసుకున్న చంద్రబాబు నాయుడు కి ఆమెశుభాకాంక్షలు తెలియచేసారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన 16 నెలల్లో కోవూరు నియోజకవర్గంలో 16 విడతలుగా 387 మంది అనారోగ్య బాధితులకు 4 కోట్ల 44 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందచేశామన్నారు.నెల్లూరు పార్లమెంట్ నియోజకర్గ పరిధిలో సీఎం ఆర్ ఎఫ్ ద్వారా 40 మందికి దాదాపు కోటి రూపాయల ఆర్థిక సహాయం అందించా మన్నారు.ఆపదలో ఉన్న అనారోగ్య పీడితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఓ వరం లాంటిదన్నారు. ఖరీదైన వైద్య ఖర్చులు భరించలేని పేదలు అనారోగ్యం పాలైతే ఇంటి పెద్దలా ఆదుకుంటున్నారని సిఎం చంద్రబాబు నాయుడు ని ఆమె కొనియాడారు.పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే గొప్ప సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందిస్తున్న మానవతా సహాయానికి కోవూరు ప్రజానీకం తరుపున ఆమె ధన్యవాదాలు తెలియచేసారు.పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలు ఆపదలో వుంటే ఆదుకునే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్ని వాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో కొడవలూరుటిడిపి అధ్యక్షులు నాపావెంకటేశ్వర్లు నాయుడు,బుచ్చిరెడ్డి పాళెం రూరల్,అర్బన్ మండల అధ్యక్షులు బెజవాడ జగదీష్, గుత్తా శ్రీనివాసరావు, ఇందుకూరుపేట మండల టిడిపి అధ్యక్షులు ఏకొల్లు పవన్ కుమార్ రెడ్డి, కోవూరు, విడవలూరు మండల టిడిపి అధ్యక్షులు శ్రీహరి రెడ్డి, కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు వీరేంద్ర నాయుడు, జెట్టి మదన్ మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై పోరాడుతాం

### ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా. కాకాణి గోవర్ధన్ రెడ్డి..

**నెల్లూరు, అక్టోబర్ 10 :**
మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణపై పోరాడుతామని మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా. కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ "వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం" కార్యక్రమం పోస్టర్‌ను మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా. కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాకాణి మాట్లాడుతూ మెడికల్ కళాశాలల ప్రైవేటీ కరణను నిరసిస్తూ, ప్రజలతో కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనేక ఉద్యమ కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రం మొత్తం మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను నిరసిస్తూ, కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుట్టాం అని తెలిపారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం కార్యక్రమాన్ని నెల్లూరు జిల్లా ఉదయగిరి నియోజకవర్గంలో లాంఛనంగా ప్రారంభించాం అని అన్నారు.మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా, చంద్రబాబు పట్టించుకోవడం లేదు అని విమర్శించారు.ప్రజల సొమ్మైన ప్రభుత్వ ఆస్తులను కొల్లగొట్టే విధంగా చంద్రబాబు ప్రవర్తిస్తున్నాడు అని అన్నారు. జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి తీసుకుని వచ్చిన 17 మెడికల్ కాలేజీలలో10 మెడికల్ కాలేజీలను చంద్రబాబు ప్రైవేట్ పరం చేస్తున్నాడు అని అన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణతో పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం కావడంతో పాటు, పేదల కోసం ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు ఏర్పాటు కాకపోవడం వల్ల పేదలకు వైద్య సేవలు దూరమవుతాయి అని పేర్కొన్నారు.చంద్రబాబు నిర్ణయం వల్ల ప్రజా ఆరోగ్యానికి భంగం కలుగుతుందని, రాజ్యాంగబద్ధ స్పీకర్ పదవి నిర్వహిస్తున్న అయ్యన్నపాత్రుడు నర్సీపట్నం మెడికల్ కళాశాల సంబంధించి అబద్ధాలు మాట్లాడడం దారుణం అని అన్నారు.జగన్మోహన్ రెడ్డి నర్సీపట్నం మెడికల్ కళాశాల వద్ద కూటమి నేతలు మాట్లాడే అబద్ధాలను ప్రజలకు తెలిసేలా చేశారు కానీ స్పష్టం చేశారు. కూటమి నేతలు చేస్తున్న తప్పులను ఒప్పుకోకుండా, జగన్మోహన్ రెడ్డిపై నిందలు వేస్తున్నారని అన్నారు.
జగన్మోహన్ రెడ్డి తెచ్చిన ప్రభుత్వ మెడికల్ కళాశాలలను చంద్రబాబు ప్రైవేట్ సంస్థలకు అమ్ముకుంటూ, సొమ్ము చేసుకోవడం దుర్మార్గమని పేర్కొన్నారు.ప్రజలకు సంబంధించిన కోట్ల రూపాయలు విలువ చేసే ఆస్తులను ప్రైవేటు పరం చేయడానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుందన్నారు. అక్టోబర్ 10వ తేదీ నుండి నవంబర్ 22వ తేదీ వరకు 42 రోజులపాటు అన్ని గ్రామాలలో, పట్టణాలలో మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజల నుండి సంతకాలు సేకరిస్తాం అని తెలియజేశారు.





వైఎస్ఆర్సిపి కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడుతున్న కాకాణి

అక్టోబర్ 28వ తేదీన నియోజకవర్గ స్థాయిలో, నవంబర్ 12వ తేదీన జిల్లా స్థాయిలో ర్యాలీ నిర్వహించి, ప్రజలలో అవగాహన కల్పిస్తాం అని అన్నారు.ప్రతి నియోజకవర్గంలో ప్రజల నుండి 60 వేల సంతకాల సేకరించడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. నవంబర్ 26వ తేదీ సేకరించిన కోటి సంతకాలను జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో గవర్నర్‌కి వినతి పత్రం రూపంలో అందజేస్తామని స్పష్టం చేశారు. చంద్రబాబు మెడలు వంచి మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనుకకు తీసుకునే వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉద్యమాన్ని కొనసాగిస్తుందని,కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిత్యం ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ,మేరిగ మురళీధర్ , మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య,నెల్లూరు రూరల్ ఇన్చార్జి ఆనం విజయకుమార్ రెడ్డి , రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ కాకాణి పూజితమ్మ , అనుబంధ సంఘాల అధ్యక్షులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు మంత్రి నారాయణ అండ

**నెల్లూరు, అక్టోబర్ 10:**
రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ఇచ్చినమాటను నిలబెట్టుకున్నారు. నెల్లూరు నగర ప్రజలన్న, నిరుపేదలన్న మంత్రి నారాయణకు ఎనలేని అభిమానం. ఎక్కడ ఉన్న ఏ పనిలో ఉన్న నిరంతరం నెల్లూరు నగర ప్రజల గురించి ఆలోచించే వ్యక్తి మంత్రి నారాయణ.ఏ కష్టం వచ్చినా తనను నేరుగా సంప్రదించండి అని మంత్రి చెబుతుంటారు.ఈ నేపథ్యంలో ఇటీవల నెల్లూరు సంతపేట పాత దుస్తుల మార్కెట్ సముదాయంలో అగ్ని ప్రమాదం సంభవించి వ్యాపారస్తులకు నష్టం వాటిల్లిందని మంత్రి నారాయణ దృష్టికి టిడిపి శ్రేణులు తీసుకెళ్లారు. ఈ మేరకు సమాచారం అందుకున్న మంత్రి నారాయణ వెంటనే అధికారులను, టిడిపిశ్రేణులనుపంపిపరామర్శించారు.వారికి అన్నివిధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ క్రమంలో చెప్పిన మాట ప్రకారం సంతపేట పాత దుస్తుల మార్కెట్ అగ్ని ప్రమాద బాధితులకు శుక్రవారం టిడిపి శ్రేణుల చేతుల మీదుగా మంత్రి నారాయణ సొంత నిధులను అందజేయించారు. మార్కెట్లో పూర్తిగా దగ్ధమైన 8 దుకాణాల వారికి 50వేలు రూపాయలు, పాక్షికంగాదెబ్బతిన్న 12 దుకాణాల వారికి 25 వేల రూపాయలు, 30 దుకాణాల వారికి పదివేల రూపాయలు వంతున మంత్రినారాయణ సొంత నిధులనుంచి సహాయం అందించారు. అదేవిధంగా అగ్ని ప్రమాదంతో దుకాణాల రూపు రేఖలు మారిపోయాయి.ఆ దుకాణాలకు మరమత్తులు చేయించి నూతన రంగులు వేయించేందుకు మంత్రి నారాయణ ప్రత్యేక చొరవ చూపారు. అదేవిధంగా భవిష్యత్తులో ఏ అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని బాధితులకు మంత్రి నారాయణ ధైర్యం చెప్పారు. దీంతో బాధితులు సంతోషం వ్యక్తం చేస్తూ మంత్రి నారాయణ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న నారాయణ వెంటే తాముంటామంటూ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ కపిర శ్రీనివాసులు, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, నగర మహిళా అధ్యక్షురాలు కప్పిర రేవతి, నగర అధ్యక్షుడు మామిడాల మధు,51 క్లస్టర్ ఇంఛార్జిశశిఅధ్యక్షుడుప్రశాంత్,డిప్యూటి కమిషన్తో పాటు టిడిపి ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



టిడిపి శ్రేణుల చేతుల మీదుగా మంత్రి నారాయణ సొంత నిధులను బాధితులకు అందజేసిన దృశ్యం

## జిఎస్టిపై అవగాహన కార్యక్రమం

**రామకుప్పం,అక్టోబర్ 10:**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరస్పర సహకారంతో జీఎస్టీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం మండల కేంద్రంలో జిల్లా జిఎస్టి డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ ఇంతియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్స్, ద్విచక్ర వాహనాలు, ట్రాక్టర్లు, టైర్లు, ఎరువులు, పిచికారి మందులు తదితర వస్తువులపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలపై అధిక భారాన్ని తగ్గించేందుకు జీఎస్టీ 28 శాతం ఉన్న వస్తువులను 18 శాతానికీ, 18 శాతం ఉన్నదాన్ని 5 శాతానికి, 5 శాతం ఉన్నదాన్ని సున్నా శాతానికి తగ్గించారన్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ పై ప్రజల్లో అవగాహన తప్పనిసరి అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వివిధ శాఖ అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



జీఎస్టీపై అవగాహన కల్పిస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిదులు



సీఎం చంద్రబాబు నాయుడుని కలిసిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దంపతులు

## సీఎం చంద్రబాబుని కలిసిన వేమిరెడ్డి దంపతులు

**నెల్లూరు,అక్టోబర్ 10 :**
వెంకటాచలం మండలం ఈదగాలి గ్రామంలో విశ్వ సముద్రం బయో ఇథనాల్ ప్లాంట్, ఇతర కార్యక్రమాల్లో పాల్గొన్నందుకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దంపతులు కలిశారు. ఈ సందర్భంగా సీఎంకి వారు స్వాగతం పలికారు.



. భూ వివాదంపై తడ రెవెన్యూ కోర్టుకు హాజరైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సభ్యులు ఏసుపాక పెంచలయ్య

## భూ వివాదంపై జిల్లా కలెక్టర్‌కి వినతి

**గూడూరు, అక్టోబర్ 10:**
తిరుపతి జిల్లా తడ మండలం తహసిల్దార్ కార్యాలయంలో కడింపాటి వెంకటేష్‌కి సంబంధించిన భూ వివాదంపై రెవిన్యూ కోర్టు జరిగింది. ఈ రెవెన్యూ కోర్టుకు తిరుపతి జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సభ్యులు ఏసు పాకు పెంచలయ్య హాజరుకావటం జరిగింది. ఈ రెవెన్యూ కోర్టుకి మండల తహసీల్దారు న్యాయమూర్తిగా వ్యవహరించారు. తడ రెవెన్యూ పరిధిలోని 84 12లో 42 సెంట్లు, 84 13 లో41 సెంట్ల భూమిలో కడింపాటి వెంకటేష్, కన్నెపరెడ్డికి మధ్య భూ సమస్య రావడంతో సదరు సమస్యను జిల్లా కలెక్టర్ డివిఎంసి మీటింగులు పెట్టడం వలన తాసిల్దారు స్పందించి ఈరోజు రెవెన్యూ కోర్టు ఏర్పాటు చేశారు. ఈ కోర్టులో సదర సమస్యపై తహసీల్దారు ఇరువురికి న్యాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పారి భాస్కర్ హాజరయ్యారు.



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న ప్రసన్న

## శుభకార్యంలో పాల్గొన్న మాజీ మంత్రి ప్రసన్న

**నెల్లూరు,అక్టోబర్ 10 :**
నెల్లూరు మాగుంటలే అవుట్, అన్నమయ్య సర్కిల్ రోడ్‌లోని హెచ్ ఎన్ ఆర్ కళ్యాణ మండపంలో నెల్లూరు రూరల్ మండలం కలివెలపాళెం గ్రామానికి చెందిన టంగుటూరి శ్రీనివాసరావు శర్మ , చౌడేశ్వరిదేవి దంపతుల మనుమడు లక్ష్మీనరసింహ కార్తికేయ, వీరవెంకట సాయిదుర్గ రిసెప్షన్‌లో మాజీ మంత్రి వైసీపీ రాష్ట్ర పిఎసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కలువబాల శంకర్ రెడ్డి. లక్ష్మీనరసింహ కార్తికేయ- వీర వెంకట సాయి దుర్గ లను ఆశీర్వదించిన ప్రసన్న కుమార్ రెడ్డి పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న వైసిపి నేతలు

## వైసిపి వార్డు సభ్యుడు మృతి.. ఆర్థిక సాయం

**రామకుప్పం, అక్టోబర్ 10:**
మండలంలోని వీర్నమల పంచాయతీ కుల్లాగానూరు గ్రామానికి చెందిన వైసిపి వార్డు సభ్యుడు మురళి గుండెపోటుతో మృతిచెందాడు. శుక్రవారం సమాచారం తెలుసుకున్న వైసీపీ నేతలు ఆయన భౌతికయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీర్నమల, పెద్దతండ, చిక్కుపల్లి తాండ, గుంటూరు తండా, వైసీపీ నేతలు, కార్యకర్తలు తరపున వారి కుటుంబానికి 30 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వైసీపీ పార్టీ తమ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వైసిపి అధ్యక్షుడు బాబు రెడ్డి, సుబ్రహ్మణ్యం ,చంద్రారెడ్డి, యశ్వంత్ రెడ్డి, మోహన్ నాయక్, రవి నాయక్, చిన్నరాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న హిందూపురం ఎంపీ బి కే. పార్థసారథి, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండమల తిప్పేస్వామి

# అమరాపురంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## ఎంపీ, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ..

**అమరాపురం, అక్టోబర్ 10.**
మండల కేంద్రంలోని అంబేద్కర్ స్మృతి వనం ప్రహరీ ఏర్పాటుకు ఎంపీ నిధుల కింద 17 లక్షలు, అమరాపురం బస్టాండ్ ప్రాంతంలో సీసీ రోడ్డు ఏర్పాటుకు 50 లక్షల రూపాయల భూమి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హిందూపురం పార్లమెంట్ సభ్యుడు బి. కే. పార్థసారథి, మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సీ దళిత నాయకులు మరియు కూటమినాయకులు గజమాలతో స్వాగతం పలికారు. మహిళలు పూర్ణకుంభ స్వాగతం పలకడంతో పాటు పూల వర్షం తో ముఖ్య అతిథులకు ఘన స్వాగతం పలికారు. స్మృతి వనంలో భూమి పూజ అనంతరం బస్టాండ్ ప్రాంతం వరకు భారీ ఊరేగింపును నిర్వహించారు. బస్టాండ్ లో సి.సి. రోడ్డుకు శంకుస్థాపన నిర్వహించారు. అనంతరం ప్రజల ఉద్దేశించి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా మడకశిర నియోజకవర్గ అభివృద్ధి లో దూసుకున్నట్లు అయితే 5 సంవత్సరాల వైకాపా పాలనలో అభివృద్ధి కుంటూ పడిందన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోనూ సి.సి. రోడ్లు ఏర్పాటుతోపాటు, త్రాగునీటి కోసం 200 బోర్లు టిడిపి ప్రభుత్వం వచ్చిన అనంతరం వేసి ప్రజల దాహార్తి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు పరిపాలనలో సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయితే జరిగిన అభివృద్ధి వైకాపా నాయకులకు కనబడటం లేదన్నారు. మాజీ ఎమ్మెల్సీగుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ అమరాపురం నందు త్వరలో వక్క మార్కెట్ ఏర్పాటుకు భూమిపూజ కార్యక్రమాన్ని మంత్రి అచ్చం నాయుడు ద్వారా చేపట్టామని పేర్కొన్నారు. అదేవిధంగా జాతీయ రహదారి పుట్టపర్తి నుండి ఇరియూర్ వరకు ఏర్పాటు, రైల్వే లైన్ హిందూపురం నుండి హిరియుర్ కు మంజూరు చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ఇండ్లు లేని నిరుపేదలకు త్వరలో ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. కృష్ణమ్మ జలాలను ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా అమరాపురం చెరువులో జలహారతి కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఎం.పీ. బీ.కే. పార్థసారథి మాట్లాడుతూ వైకాపా అధినేత జగన్ మోహన్ రెడ్డి మతిస్థిమితం కోల్పోయి కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆయన ఆరోపించారు. సూపర్ సిక్స్ లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత గ్యాస్ సిలిండర్లు వంటి అనేక పథకాలను ప్రవేశపెట్టారని నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు బాధ్యతగా కృషి చేస్తానన్నారు. అదేవిధంగా జివిస్టి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించడంతో దీనిపై పట్టణంలో ప్రత్యేక ప్రచారాన్ని ఎంపీ, పార్థసారథి, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి షాపుల వద్ద జివిస్టి తగ్గింపు ద్వారా ప్రజలకు ఎంతో మేలు చేకూరాలని వివరించారు. అదేవిధంగా అంగనవాడి కేంద్రంలో నిర్వహించిన ఆడపిల్లలకు ప్రత్యేక రక్షణ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు పీ.డీ. నరసయ్య, డి. ఈ. వెంకటేశ్వర్లు, తహసిల్దార్ లక్ష్మీనరసింహం, ఎంపీడీవో రామారావు, ఆర్. ఐ. విన్సెంట్ పాల్, టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, శివరుద్రప, పి. ఆర్. నరసింహమూర్తి, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, టిడిపి సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్, దాదా పీర్, మండల క్లస్టర్ కన్వీనర్ నవీన్ కుమార్, కృష్ణమూర్తి, కో కన్వీనర్ చెన్నప్ప, పార్లమెంట్ తెలుగువత ఉపాధ్యక్షుడు రఘు, యువ నాయకుడు నాగోనపల్లి మంజునాథ్, డీలర్ల సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, ఉపాధ్యక్షుడు అను స్టూడియో హనుమంతు, మాజీ ఎంపిటిసి నాగరాజు, మాజీ ఎంపీపీ రామిరెడ్డి, దాసరి రవి, మార్కెట్ డైరెక్టర్ చంద్రశేఖర్ గుప్తా, ఆయకట్టు సంఘంఅధ్యక్షుడు నరసింహమూర్తి, వీరప సముద్రం మంజునాథ్ తిప్పేస్వామి,తమడేపల్లి హనుమంతరాయ, గొల్ల మారనపల్లి రామచంద్రప్ప, ఎంపిటిసి ఓంకార్ స్వామి, తిప్పయ్య, మాజీ ఎంపిటిసి శివకుమార్, లింగరాజు, డీలర్ నాగరాజు, మెంబర్ సిద్దేశ్వర, నవీన్,నరసింహమూర్తి, శకునప్ప హనుమంతరాయ తదితరులు పాల్గొన్నారు.



అమరాపురం బస్టాండ్ ప్రాంతంలో సిసి రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



అంబేద్కర్ స్మృతి వనంలో డిజిటల్ లైబ్రరీ, ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ, శంకుస్థాపన చేస్తున్న ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల



రామారావు విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ చేస్తున్న ఎం.పీ. పార్థసారథి, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

# రామారావు విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ.

**అమరాపురం, అక్టోబర్ 10:**
మండల పరిధిలో హల్కూరు గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు గారి విగ్రహ ఏర్పాటుకు శుక్రవారం ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు భూమి పూజ చేశారు. అమరాపురం మండలం కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవానికి వచ్చిన సందర్భంగా ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్యే ఎమ్మెల్సీ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రజలకు ఎన్నో పథకాలు అమలుచేసి ప్రజల హృదయాల్లో నిలచిన. మహనీయుడు అలాంటి మహా వ్యక్తి విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. హలుకూరు డీలర్ హేమంత రాజు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి మండల తెదేపా నాయకులు, తెదేపా మండల కన్వీనర్ కృష్ణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు,ఏ డి సి సి బ్యాంక్ అధ్యక్షులు గణేష్, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్,,మాజీ జడ్పిటిసి నరసింహమూర్తి, సీనియర్ నాయకుడు శివ రుద్రప్ప, కార్యకర్తలు హాజరయ్యారు.



అగళి మండలం నుండి తరలి వెళుతున్న దళిత నాయకులు

# వైకాపా ఎస్సీ సెల్ జిల్లా విస్తృతస్థాయి సమావేశం

## తరలివెళ్ళిన అగళి మండల దళిత నాయకులు..

**అగళి, అక్టోబర్ 10 :**
వైఎస్ఆర్సీపీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం హిందూపురంలో నిర్వహించిన జిల్లా విస్తృత సాయి సమావేశానికి అగళి మండలం వైఎస్ఆర్సీపీ దళిత నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు.హిందూపురం పట్టణంలోని సాయిరాం ఫంక్షన్ హాల్ నందు రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ సిఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన విస్తృత సాయి ఎస్సీ సెల్ జిల్లాస్థాయి సమావేశానికి వైయస్సార్సీపి బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హలుకూరు కాంతరాజు, మడకశిర నియోజకవర్గ సమన్వయకర్త ఈర లక్కప్ప,హల్కూరు కాంతరాజు హాజరయ్యారని తెలిసింది.శ్రీ సత్యసాయి జిల్లాలోని నలుమూలల నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సోదరులు సమక్షంలో రాష్ట్రంలోని దళితులను ఏకం చేసేందుకు ఈ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దళితులపై దాడులు,బెదిరింపులు, హింస,దళిత వ్యతిరేక విధానాలను ఎండ గట్టేందుకు ఈ విస్తృతస్థాయి దళిత ఐక్యవేదిక కార్యక్రమంలో మాజీమంత్రి శ్రీసత్యసాయి జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్, హిందూపురం పార్లమెంట్ పరిశీలకుడు రమేష్ రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి చౌళూరు మధుమతి రెడ్డి, హిందూపురం సమన్వయకర్త దీపికమ్మ, రాష్ట్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కనకారావు తదితరులు,మడకశిర నియోజకవర్గం లోని వైసీపీ దళితనాయకులు, సోదరులు,అభిమానులు అధిక సంఖ్యలో వైఎస్ ఆర్సీపీ శ్రేణులు,జగనన్న సైనికులు పాల్గొన్నారని అన్నారు.ఈ సమావేశానికి మాజీ సర్పంచ్ ద్యావన్న తనయుడు గురులింగప్ప,వార్డ్ మెంబర్ మల్లికార్జున,ఓబులేసు, లింగరాజు,శివన్న,నవీన్, నరసింహమూర్తి, హనుమంతరాయప్ప, తదితర దళిత నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు




ఎంపీ బి కే పార్థసారథి, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి గజమాలతో స్వాగతం పలుకుతున్న దేశం పార్టీ నాయకులు. జీఎస్టీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించడంతో అమరాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం. జివిస్టి పత్రికలను దుకాణాలలో అందజేస్తున్న దృశ్యం

# అంతరాష్ట్ర సర్వీసుల్లో ఉచిత పయాణం కల్పించండి

## ఆర్టీసి అధికారులకు వినతి..

**రోళ్ల, అక్టోబర్ 10 :**
మడకశిర నియోజకవర్గం కర్ణాటక సరిహద్దు ప్రాంతంలో ఉండడం తో నియోజకవర్గం లో తిరిగే బస్ లు కర్ణాటక ప్రాంతంలో తిరుగుతుండడం మూలంగా అంతరాష్ట్ర బస్ లో మహిళా లకు ఫ్రీ బస్ లేక ఇబ్బందులు పడుతున్నారని సభ్యులు ఆర్ టి సి అధికారులు విన్నవించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో శుక్రవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఆర్ టి సి అధికారి నరసప్ప హాజరైనారు. ఈసందర్భంగా సర్పంచ్ లు ఎంపీటీసీ సభ్యులు పలు సమస్యలను అయన దృష్టికి తీసుకెళ్లారు. ఆంధ్ర బస్ లు కర్ణాటక ప్రాంతంలో తిరిగే సమయంలో ఛార్జి లు వసూలు చేసుకోవచ్చని ఆంధ్ర లో తిరిగేటప్పుడు మహిళాలకు ఛార్జి లు వసూలు చేయకుండా ఫ్రీ గా ప్రయాణం చేసేటట్లు చూడాలన్నారు.అదేవిదంగా ఎం రాయపురం పంచాయతీ కేంద్రానికి కేవలం రెండు సింగల్స్ బస్ తిరుగుతుందని 4 సింగిల్స్ బస్ నడపాలని సభ్యులు విన్నవించారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ లు జగదీష్ బాబు, లింగరాజు, నాగరాజు, సర్పంచ్ నరసింహప్ప,నాయకులు ఎర్రగుంటేశ్వర, సోమశేఖర్, రవి తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసి అధికారికి వినతిపత్రం అందిస్తున్న ఎంపీటీసీలు, సర్పంచ్,నాయకులు



సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు తదితర దళిత నాయకులు



అమరాపురం మండలానికి తరలుతున్న దళిత నాయకులు

# స్మృతి వనం కార్యక్రమానికి తరలిన దళిత నాయకులు

**రోళ్ల, అక్టోబర్ 10 :**
అమరాపురం మండలకేంద్రంలో అంబేద్కర్ స్మృతి వనం ప్రహరీ, డిజిటల్ లైబ్రరీ శంకుస్థాపన కార్యక్రమానికి మండలం నుంచి దళిత నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అమరాపురం మండలం కేంద్రంలో రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వారి తలరాత మార్చడం కోసం నిరంతరం పరితపించి భారత రాజ్యాంగాన్ని సృష్టించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ శృతి వనం ప్రహరీ గోడ డిజిటల్ లైబ్రరీ భవనాలకు శంకుస్థాపన కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా లిహిందూపురం ఎంపీ బీకే పార్థసారథి ఎమ్మెల్యే టీటీడీ పాలక మండలి సభ్యులుఎమ్మెస్ రాజు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో రోళ్ల మండలం నుంచి నియోజకవర్గ ఎస్ సి సెల్ ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి, నాయకులు నారాయణ,ఫీల్డ్ అసిస్టెంట్ మంజునాథ్, సర్వేయర్ హనుమంతరాయ తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు ఇష్టపడి చదివి ఉన్నతస్థాయికి ఎదగాలి

## అంతర్జాతీయ బాలికల దినోత్సవం ర్యాలీ.. ఎంఈఓ కృష్ణమూర్తి రాజు .. మార్కెట్ యార్డ్ డైరెక్టర్ శివరాములు..

**అగళి,అక్టోబర్ 10 :**
బాలికలు ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఎంఈఓ కృష్ణమూర్తి రాజు పేర్కొన్నారు. ా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో వాడవాడల అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా విద్యార్థినిలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో అధికారులతో పాటు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ యువరాములు పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణం లోని ఆర్ డి టి ఆడిటోరియంలో శుక్రవారం అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని ఆర్డిటి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల ప్రత్యేక అధికారి చంద్రశేఖర్, జెడ్పిటిసి ఉమేష్, ఎంపీడీవో రాజేంద్ర ప్రసాద్,పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంబించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో బాలికలు విద్య ద్వారా అభివృద్ధి చెందితే వారికుటుంబాలు గ్రామాలు అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు.చదువు గొప్ప స్థాయిలో నిలుపుతోందని తెలిపారు.అమ్మాయిలు గొప్ప స్థాయిలో స్థిరపడడానికి తల్లిదండ్రులు చదువుతో పాటు విలువలపై అవగాహన కల్పించాలని అంగన్వాడి సూపర్వైజర్ లీలావతి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతంలో బాలికలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు బాధ్యతగా ప్రవర్తించాలని ఏటీఎల్ ఓబులేష్ పేర్కొన్నారు.పిల్లలకు ఆర్థిక రక్షణ విషయంలో తల్లి దండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనబరిస్తే పిల్లలు గొప్ప స్థాయిలో స్థిరపడతారని అన్నారు. ప్రపంచంలో అందరూ సమానం అందరూ బాధ్యతగా పిల్లలకు నాణ్యమైన విద్య అందిస్తే వారి భవిష్యత్ కు బంగారు బాట వేసినట్లు అవుతుందని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. మూడు రోజులపాటు మండల వ్యాప్తంగా ఉన్న పాఠశాలలలో నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఈసందర్భంగా బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో 8 9 10వ తరగతి భాలికలు వారి తల్లిదండ్రులు,సర్పంచ్ లక్ష్మమ్మ, ఉపాధ్యాయులు, అంగన్వాడి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




ర్యాలీలో పాల్గొన్న అధికారులు నాయకులు విద్యార్థినిలు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అధికారులు ప్రజా ప్రతినిధులు. సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో రాజేంద్రప్రసాద్

# బాలిక విద్యతోనే కుటుంబం, సమాజం అభివృద్ధి

**బత్తలపల్లి, అక్టోబర్ 10 :**
బాలికలను విద్యావంతులుగా తీర్చిదిద్దితే కుటుంబము, సమాజం అభివృద్ధి చెందుతుందని ఉద్దేశంతో బాలికల విద్యను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని పలువురు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ సిడిపిఓ సరస్వతి అధ్యక్షతన అంతర్జాతీయ బాలిక దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పిటిసి కోటి సుధా,మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణారెడ్డి, ఎంపీడీవో నరసింహనాయుడు, తహసిల్దార్ స్వర్ణలత, బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయంతి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం బాలికలను విద్యావంతులుగా తీర్చిదిద్దితే కుటుంబము సమాజం అభివృద్ధి చెందుతుందని ఉద్దేశంతోనే బాలికల విద్యను ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. మండల స్పెషల్ ఆఫీసర్ కృష్ణారెడ్డి, ఎంపీడీవో నరసింహనాయుడు మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధంలో ప్రతి ఒక్కరి పాత్ర కీలకమని బడి మానేసిన బాలికలను తిరిగి పాఠశాలలో చేర్చడంలో సమాజం బాధ్యత వహించాలన్నారు.



మాట్లాడుతున్న జడ్పిటిసి కోటి సుధా

అనంతరం జడ్పిటిసి కోటి సుధా మాట్లాడుతూ మహిళా శక్తి విద్యతో ఆత్మవిశ్వాసాన్ని పెంచుకొని ఎటువంటి లక్ష్యమైన సాధించగలదు అని, బాలికల అభివృద్ధికి ప్రభుత్వం ఆధునిక వసతులతో కూడిన పాఠశాలలు రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తుందని వివరించారు. ప్రతి బాలిక ఈ అవకాశాలను వినియోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆమె సూచించారు. అంతకుమునుపు నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన బాలికలకు బహుమతులను ప్రధానం చేశారు.అంగన్వాడీ సిబ్బంది పోషణ మా కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను అధికారులు పరిశీలించారు. ఈ నెలలో జన్మించిన తల్లి ఇంటి వద్ద అమ్మ పేరుతో మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు దేవమణి, ఎర్రమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన బాలికలకు బహుమతులు ప్రధానం చేస్తున్న దృశ్యం



దుద్దేకుంట జడ్పీ హైస్కూల్లో బాలికా దినోత్సవం సందర్భంగా విద్యార్థినులతో మాట్లాడుతున్న ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి

# బాలికల విద్యాభివృద్ధితోనే దేశాభివృద్ధి

## దుద్దేకుంట జడ్పీ హైస్కూల్లో అంతర్జాతీయ బాలికా దినోత్సవం.. ఐసీడీఎస్ సూపర్వైజర్ రమాదేవి...

**బెళుగుప్ప, సెప్టెంబర్ 10 :**
బాలికల విద్యాభివృద్ధితోనే దేశాభివృద్ధి జరుగుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి పేర్కొన్నారు. శుక్రవారం బెళుగుప్ప మండలం పరిధిలోని దుద్దేకుంట జడ్పీ హైస్కూల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ బాలికలు విద్యారంగంలో రాణిస్తూ మహిళలుగా పురుషులతో సమానంగా అన్నిరంగాల్లో ముందుకెళ్ళాలన్నారు. బాల్య వివాహాల నివారణపై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. బాలికలు విద్యలో రానిస్తేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఇదేక్రమంలో వారికి సామాజిక ఆరోగ్య వ్యక్తిగత అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని అందువల్ల బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ఏవైనా సమస్యలు ఉపన్నమైనప్పుడు బాలికలు ఫిర్యాదుల బాక్సులో సమస్య తీవ్రతను వివరిస్తూ లిఖితపూర్వకంగా అందులో పొందుపరచాలని, 18 సంవత్సరాలు పూర్తయ్యేవరకు వివాహం చేసుకోకూడదంటూ ఎలాంటి ముప్పు వాటిల్లినా.. హక్కులకు భంగం కలిగినా.. వెంటనే హెల్ప్ లైన్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యమని ఈక్రమంలో బాలికలు పౌష్టికాహారాన్ని తీసుకోవటం ద్వార ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందవచ్చని తెలియజేశారు.అంతర్జాతీయ బాలిక దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ నెలలో నిర్వహిస్తారన్నారు. బాలికలకు విద్య పోషణ చట్టపరమైన హక్కులు వైద్య సంరక్షణ హింస బలవంతపు బాల్య వివాహాల పై అవగాహన పెంచడం మరియు బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను నివారించి వారి హక్కులను తెలియజేశారు.ప్రపంచవ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు వివక్షత పై అవగాహన పెంచడం బాలికలు యువతులు వారి వారి రంగాలలో ప్రచారం పరిశోధనలకు సంబంధించి సాధించిన అభివృద్ధిని ప్రతిబింబించేలా అంతర్జాతీయ బాలికాదినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, ప్రధానోపాధ్యాయులు, మహిళా పోలీస్,ఏఎన్ఎం, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు..



విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఐసిడిఎస్ అధికారులు




శ్రీ సరస్వతి విద్యా మందిరంలో జరిగిన సప్తశక్తి సంగం సమావేశంలో మాట్లాడుతున్న నిత్య సురభి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ శ్రీమతి డాక్టర్. ఎస్. నిర్మలా మురళి

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

*రాష్ట్ర సేవికా సమితి జిల్లా కార్యవాహక శ్రీమతి నాగరత్నమ్మ ..*

**అనంతపురం రూరల్, సెప్టెంబర్ 10 :**
పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణం అంటే మన ఇల్లు, చుట్టుపక్కల పరిసరాలు, గుడి, బడి, మనం నడిచే రోడ్డు అన్నీ శుభ్రంగా ఉండాలని రాష్ట్ర సేవికా సమితి జిల్లా కార్యవాహక శ్రీమతి నాగరత్నమ్మ అన్నారు. అనంతపురం నగరంలోని శ్రీ సరస్వతి విద్యా మందిరంలో సప్తశక్తి సంగం సమావేశం నిర్వహించారు. సప్తశక్తి సంఘం సమావేశంలో రాష్ట్ర సేవిక సమితి జిల్లా కార్యవాహక శ్రీమతి నాగరత్నమ్మ , ఎస్ఎస్బిఎన్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రధాన వక్తలుగా శ్రీమతి కే. నిర్మలమ్మ, నిత్య సురభి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ శ్రీమతి డాక్టర్. ఎస్. నిర్మలా మురళి హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీమతి నాగరత్నమ్మ మాట్లాడుతూ ప్రకృతి యొక్క విభిన్న రూపాలు భూమి, జలం, వాయువు కలుషితం కాకుండా చూడాలన్నారు. ప్లాస్టికిని నిషేధించడం. సంచుల వాడకం పెంచడం. నీటిని పొదుపు చేయడం. హిందూ జీవన విధానమే పర్యావరణం. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరూ ఆచరించేలా చెయ్యాలన్నారు. ఎస్ఎస్బిఎన్ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీమతి కె. నిర్మలమ్మ మాట్లాడుతూ కుటుంబంలో స్త్రీ పాత్ర, స్త్రీలో దాగివున్న సప్తశక్తుల గురించి వివరించారు. స్మృతి అంటే విన్నది గుర్తించుకోవడం అని, ఇందులో స్త్రీ పాత్ర ఎక్కువగా ఉంటుందన్నారు. మేదస్సు అంటే వినడం, గుర్తించుకోవడం, తిరిగి మాట్లాడడం అన్నారు.మీ ఇంట్లో ఎవరైనా తాంబూలం ఇవ్వాలనుకుంటే ముందుగా మీ ఇంటి పనివాళ్లకు ఇవ్వాలి అని గరికపాటి చెప్పిన విషయం గుర్తుచేశారు. నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ శ్రీమతి ఎస్. డాక్టర్ నిర్మలమురళి కుటుంబ వ్యవస్థ అప్పట్లో భారతదేశంలోని ఉమ్మడి కుటుంబాల గురించి వివరించారు. కుటుంబాలు బాగుంటే సమాజం బాగుంటుందన్నారు.. సోమరితనం, బద్ధకం, పిల్లల్లోనూ, పెద్దల్లోనూ ఉండకూడదన్నారు. పిల్లల్ని గారాబం చేయకూడదన్నారు. స్త్రీ కూతురిగా, విద్యార్థినిగా, భార్యగా, కోడలిగా అన్ని పాత్రల్ని పోషిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాతృమూర్తులు, మాతాజీలు పాల్గొన్నారు.





శ్రీ సరస్వతి విద్యా మందిరంలో జరిగిన సప్తశక్తి సంగం సమావేశంలో పాల్గొన్న వారు.



బిటిపి క్రస్ట్ గేట్లు పరిశీలిస్తున్న కలెక్టర్ ఆనంద్.
ప్రాజెక్టు స్థితిగతులపై నీటి పారుదల శాఖ అధికారులను అడిగి తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్ ఆనంద్

# భైరవాణి తిప్ప ప్రాజెక్టు భద్రమేనా

## అధికారులను అడిగి తెలుసుకున్న నూతన కలెక్టర్ ఓ. ఆనంద్ ..

**రాయదుర్గం, అక్టోబర్ 10:**
రైతులకు వరప్రసాదమైన భైరవాణి తిప్ప ప్రాజెక్టు పూర్తి భద్రతగా ఉన్నదా అంటూ ఇరిగేషన్ అధికారులను జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ అడిగి తెలుసుకున్నారు. అనంతపురం జిల్లా కలెక్టర్గా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొట్టమొదటిసారిగా శుక్రవారం రాయదుర్గం నియోజకవర్గంలోని గుమ్మగట్ట మండలం పరిధిలో ఉన్న మధ్యతరహా ప్రాజెక్టు భైరవాణి తిప్ప ప్రాజెక్టును ఆయన పరిశీలించారు. ప్రాజెక్టుకు చెందిన 12 ట్రస్ట్ గేట్ల పటిష్టతను అలాగే ప్రాజెక్టులో ఉన్న నీటి నిలువ, ప్రాజెక్టు గట్టు సామర్థ్యం కుడి ఎడమ కాలువల పరిస్థితి గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఓ ఆనంద్ విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో మధ్యతరహా ప్రాజెక్టుల్లో ఒకటైన భైరవాణి తిప్ప ప్రాజెక్టు ఒకటని అన్నారు. ఈసారి సకాలంలో వర్షాలు పడ్డాయని అంతేకాకుండా కర్ణాటక ప్రాంతంలోని విస్తారంగా వర్షాలు రావడంతో వేదావతి పూర్తిస్థాయిలో వరద నీరు ప్రవహించడంతో ప్రాజెక్టుకు వరద నీరు వచ్చి చేరిందని ఆయన అన్నారు. బి టి పి ప్రాజెక్టు 1655 అడుగులు ఉండగా ఇప్పటికే 1654 అడుగుల మేరకు నీరు వచ్చి చేరిందని జిల్లా నీటి పారుదల శాఖ ఎస్ ఈ విశ్వనాథరెడ్డి తెలిపారు. డిసెంబర్ రెండో వారంలో ఆయకట్టుకు నీటిని విడుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆయకట్టు రైతులు తడి పంటల పై మక్కువ చూపకుండా ఆరుతడి పంటలపై మక్కువ చూపాలని ఆయన కోరారు. ఎడమ కాలువ కింద ఉన్న ఆయకట్టు రైతులు కాలువలను శుభ్రం చేసుకుని పెట్టుకోవాలని ఆయన కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆనంద్ గుమ్మగట్ట గ్రామంలోని బాలికల రెసిడెన్ స్కూల్ కు వెళ్లి విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడారు. రెసిడెన్సి పాఠశాలలో వసతులు పై ఉన్నాయని విద్యార్థులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రజాక్ వలి తోపాటు రెవెన్యూ సిబ్బంది నీటిపారుదల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



గుమ్మగట్ట బాలికల రెసిడెన్సి స్కూల్లో వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్ ఆనంద్

# పిన్నేపల్లిలో ఇంటింటి చెత్త సేకరణ పరిశీలన

## డిప్యూటీ ఎంపీటీవో, ఇంచార్జ్ ఈవో శశికళ..

**యాడికి, అక్టోబర్ 10 :**
యాడికి మండల పరిధిలో పిన్నేపల్లి గ్రామంలో శుక్రవారం చెత్త సేకరణ పరిశుభ్రతపై డిపిటిక్ ఎంపీటీవో. ఇంచార్జ్ ఈవో. శశికళ పరిశీలన ప్రజలకు అవగాహన కలిగించారు. ఇంటింటికి వెళ్లి పరిశుభ్రత చర్యలను పరిశీలించారు. తడిచెత్త, పొడిచెత్త వేరువేరుగా వేస్తున్న వాటిని పరిశీలించారు సిబ్బందికి వాటిని చెత్త నుండి సంపద తయారీ కేంద్రానికి వేరువేరుగా వేయాలని సూచించారు. గ్రామ ప్రజలకు తడిచెత్త , పొడిచెత్త వేరు వెయ్యడం వల్ల చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని తరలించి వాటి వలన ఎరువులు తయారుచేసి వాటిని రైతులకు అమ్ముతామన్నారు. దీనివల్ల పంచాయితీకి ఆదాయ వస్తుందని తెలిపారు. గ్రామంలో మురికి కాలవలు శుభ్రపరిచి బీజింగ్ పౌడర్ చెల్లించారు పరిశుభ్రం పాటించాలని ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఈవో.శశికళ తో పాటు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పిన్నేపల్లిలో పంచాయతీ పరిశుభ్రత చర్యలు చేపట్టిన సిబ్బంది



పిన్నేపల్లి గ్రామంలో పంచాయతీ పరిశుభ్రత చర్యలు చేపట్టిన సిబ్బంది

# బాలికలు విద్యారంగంలో రాణించాలి

## అంతర్జాతీయ బాలికల దినోత్సవం.. ఐసీడీఎస్ సూపర్వైజర్లు విజయ్ కుమారి. శంషాద్ బేగం..

**యాడికి, సెప్టెంబర్ 10 :**
యాడికి, రాయల చెరువు గ్రామాలలో శుక్రవారం అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భముగా ఐసిడిఎస్లు విజయ్ కుమారి. శంషాద్ బేగం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. యాడికిలో ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ కుమారి రాయలచెరువులో ఐసిడిఎస్ సూపర్వైజర్ శంషాద్ బేగం మాట్లాడుతూ బాలికలు విద్యారంగంలో రాణిస్తూ మహిళలుగా పురుషులతో సమానంగా అన్నిరంగాల్లో ముందుకెళ్ళాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు. బాల్య వివాహాల నివారణపై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు యాడికి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల. రాయలచెరువు ఉన్నత పాఠశాలలో ఆయా గ్రామ పాఠశాల విద్యార్థులతో సూపర్వైజర్లు అంగన్వాడి సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బాలికలు విద్యలో రానిస్తేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఇదేక్రమంలో వారికి సామాజిక ఆరోగ్య వ్యక్తిగత అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. బాల్య వివాహలు చట్ట విరుద్ధమని అందువల్ల బాల్య వివాహల నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. ఏవైనా సమస్యలు ఉపన్నమైనప్పుడు బాలికలు ఫిర్యాదుల బాక్సులో సమస్య తీవ్రతను వివరిస్తూ లిఖితపూర్వకంగా అందులో పొందుపరచాలని, 18 సంవత్సరాలు పూర్తయ్యేవరకు వివాహం చేసుకోకూడదంటూ ఎలాంటి ముప్పు వాటిల్లినా.. హక్కులకు భంగం కలిగినా.. వెంటనే హెల్ప్ లైన్ నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యమని ఈక్రమంలో బాలికలు పౌష్టికాహారాన్ని తీసుకోవటం ద్వార ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందవచ్చని తెలియజేశారు.అంతర్జాతీయ బాలిక దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబర్ 11వ తేదీన నిర్వహించబడుతుంది సిడిపిఓ ఆదేశాల మేరకు ముఖ్యంగా బాలికలకు విద్య పోషణ చట్టపరమైన హక్కులు వైద్య సంరక్షణ హింస బలవంతపు బాల్య వివాహాల పై అవగాహన పెంచడం మరియు బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను నివారించి వారి హక్కులను తెలియజేశారు. ప్రపంచవ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు వివక్షత పై అవగాహన పెంచడం బాలికలు యువతులు వారి వారి రంగాలలో ప్రచారం పరిశోధనలకు సంబంధించి సాధించిన అభివృద్ధిని ప్రతిబింబించేలా ఈ అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా ర్యాలీ కూడా నిర్వహించడం అయినది . చదివే ముద్దు పెళ్లి వద్దు అంటూ అంగన్వాడి సిబ్బంది విద్యార్థులతో ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు విజయ్ కుమారి. శంషాద్ బేగం వైద్య సిబ్బంది జుబేదా. రాధమ్మ.
షబ్బీర్. వెలుగు ఏపీఎం చంద్రశేఖర్. అంగన్వాడి టీచర్లు మహాలక్ష్మి. హేమలత. విజయ్ కుమారి. అంగన్వాడి కార్యకర్తలు. హెల్త్ సిబ్బంది విద్యార్థినిలు పాల్గొన్నారు.



రాయల చెరువులో ఐసిడిఎస్ సూపర్వైజర్ శంషాద్ బేగం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం



యాడికిలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ర్యాలీ చేపడుతున్న దృశ్యం. అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా యాడికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయకుమారి



# 90శాతం సబ్సిడీతో పప్పుశెనగ ఇవ్వాలి

## రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి. హెచ్ రాయుడు..

**బెళుగుప్ప, అక్టోబర్ 10:**
జిల్లాలో 90 శాతం సబ్సిడీతో రైతులకు పప్పుశనగ విత్తనాలను పంపిణీ చేయాలని ఎపి రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి హెచ్.రాయుడు డిమాండ్ చేశారు. బెళుగుప్ప మండల కేంద్రం హామాలి ఆఫీసు లో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 2025 రబీలో పప్పు శనగ 25 శాతం సబ్సిడీ ఇస్తామని ప్రకటించడం వల్ల రైతులకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు.పప్పు శనగ బయట మార్కెట్లో రూ.5800 నుండి రూ.6000 వరకు ఉందన్నారు.ప్రభుత్వం రూ.7800 ధర నిర్ణయించి 25శాతం సబ్సిడీ ఇస్తామనడం రైతులకు తీవ్ర అన్యాయం చేయడమే అవుతుందన్నారు. పంటలు చేతికందక తీవ్ర సంక్షోభంలో ఉన్న రైతులు పంటలుసాగు చేయాలంటే 90 శాతం సబ్సిడీతో విత్తనాలు ఇవ్వాలన్నారు.రబీ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులు పప్పుశనగ విత్తనాల కోసం ఎదురు చూస్తున్నారన్నారు.జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే 90 శాతం సబ్సిడీ తో విత్తనాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం పంట నష్టపోయిన రైతులకు పంటనష్టపరిహారం ప్రకటించి వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయాలన్నారు.రైతు సేవా కేంద్రాల ద్వారా సబ్సిడీతో ఎరువులు, పురుగుమందులు ఇవ్వాలన్నారు.




దోమలపై దండయాత్ర ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

# దోమలపై దండయాత్ర, పరిసరాల పరిశుభ్రత

**తాడిపత్రి, అక్టోబర్ 10:**
స్థానిక విజయనగర్ కాలనీ, కాలువగడ్డ విధీలలో శుక్రవారం డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా దోమలపై దండయాత్ర, పరిసరాల పారిశుభ్రత కార్యక్రమం నిర్వహించారు. శాసనసభ్యులు జేసీ అస్మిత్ రెడ్డి ఆదేశాల మేరకు కౌన్సిలర్ కోటా సుశీలమ్మ, వార్డు ఇన్ ఛార్జ్ కోట లక్ష్మిరెడ్డి సంజీవనగర్- 24 సచివాలాయం రోడ్డులో దోమలపై దండయాత్ర పరిసరాల /పరిశుభ్రతపై ర్యాలీ నిర్వహించి, కాలనీవాసులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరుగురు మట్కా నిర్వాహకుల అరెస్ట్

*4 లక్షల రూపాయలు స్వాధీనం*

**తాడిపత్రి, అక్టోబర్ 10:**
పట్టణంలో వివిధ ప్రాంతాలలో శుక్రవారం నిర్వహించిన దాడుల్లో ఆరుగురు మట్కా నిర్వాహకులను అరెస్ట్ చేశామని పట్టణ సీఐ ఆరోహణరావు తెలిపారు. ఈసందర్భంగా సీఐ ఆరోహణ రావు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ జగదీశ్, తాడిపత్రి సబ్ డివిజనల్ ఆఫీసర్ ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఉత్తర్వుల మేరకు, తమకు అందిన సమాచారంతో నందలపాడుకు చెందిన చుక్కలూరు చాంద్ బాష, బంకమడి వీధికి చెందిన మెహతార్ మహమ్మద్ రజాక్, నందలపాడు చెందిన గంజల లక్ష్మయ్య, హరిజనవాడకు చెందిన మేకల పుల్లయ్య, పీర్లమాన్యం, శ్రీనివాసపురం చెందిన మక్తుం పాల మాబు, పీర్లమాన్యం, శ్రీనివాసపురం చెందిన దూదేకుల సిద్దిక్ బాష మట్కా నిర్వహిస్తున్నారని తెలిసి సిబ్బంది సహాయంతో అరెస్టు చేశామన్నారు. వారి వద్ద నుండి మొత్తంగా నాలుగు లక్షల రూపాయలు సీజ్ చేశామని తెలిపారు.

# హెడ్ కానిస్టేబుల్ నందగోపాల్ మృతి

**అనంతపురం రూరల్, సెప్టెంబర్ 10 :**
హెడ్ కానిస్టేబుల్ నందగోపాల్ షుగర్ ఎక్కువ కావడంతో మృతి చెందారు. ఒక్కసారిగా షుగర్ ఎక్కువ కావడంతో కూతురు ఆసుపత్రికి తీసుకెళ్లగా దారి మధ్యలోనే మృతి చెందినట్లు సిబ్బంది వెల్లడించారు. ఇటీవల తన కూతురికి కజకిస్తాన్లో ఎంబిబిఎస్ సీట్ రావడంతో తన కూతురు డాక్టర్ కాబోతుందని ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. మరోవైపు కొడుకు హైదరాబాదులో గ్రూప్ కి ప్రిపేర్ అవుతూ ఉండగా నంద గోపాల్ భార్య కూడా అక్కడే ఉన్నారు. దీంతో పోలీసువర్గాల్లో విషాదం నెలకొంది.

# భారీ ప్రాజెక్టులకు దూరం



కల్కి 2 నుంచి ఔట్ అయ్యాక దీపికా పదుకొణె ఏదో విషయంలో ఈ మధ్య వార్తల్లో ఉంటున్నారు. ఎన్నో ఏళ్లుగా ఇండస్ట్రీలో చాలామంది హీరోలు 8 గంటలు మాత్రమే పని చేస్తున్నారని అగ్ర కథానాయిక దీపికా పదుకొణె అన్నారు. వర్కింగ్ అవర్స్ కారణంగా ఆమె భారీ ప్రాజెక్ట్‌ల నుంచి వైదొలిగారని వార్తలు వస్తోన్న విషయం తెలిసిందే. దీనిపై ఎట్టకేలకు తాజాగా ఆమె స్పందించారు. ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఒక ఆత్మాభిమానం ఉన్న నటిగా నన్ను ఇబ్బందిపెట్టే వాటిని అంగీకరించను. భారతీయ చలనచిత్ర పరిశ్రమలో చాలామంది సూపర్‌స్టార్‌లు, అగ్ర హీరోలు ఎన్నోఏళ్లుగా 8 గంటలు మాత్రమే పని చేస్తున్నారు. ఇదేం రహస్యం కాదు. కానీ, ఇన్నేళ్లలో ఈ విషయం ఎప్పుడూ వార్తల్లో నిలవలేదు. ఇప్పుడు వాళ్ల పేర్లు చెబితే మొత్తం విషయం తప్పుదోవ పడుతుంది. అందుకే వాళ్ల పేర్లు చెప్పాలనుకోవడం లేదు. కానీ, చాలామంది హీరోలు 8 గంటలే పని చేస్తారని అందరికీ తెలిసిన విషయమే. అంతేకాదు.. వారిలో చాలామంది సోమవారం నుంచి శుక్రవారం వరకు మాత్రమే షూటింగ్‌లలో పాల్గొంటారు. వారాంతాల్లో పని చేయరని తెలిపారు. న్యాయంగా పోరాటం చేస్తున్న కారణంగా మీరు ఇబ్బందిపడ్డారా అని అడిగిన ప్రశ్నకు దీపిక స్పందించారు. నేను దీన్ని చాలాసార్లు ఎదుర్కొన్నాను. ఇది కొత్తేం కాదు. దీన్ని ఎలా వెల్లడించాలో కూడా నాకు తెలియడం లేదు. ఎన్నో పోరాటాలను నిశ్శబ్దంగా ఎదుర్కొన్నాను. కానీ, కొన్ని కారణాల వల్ల అవి బహిరంగంగా మారతాయి. నేనెప్పుడూ దేనిపైనా స్పందించను. నిశ్శబ్దంగా యుద్ధాలను చేయడం మాత్రమే నాకు తెలుసు. అలా చేస్తేనే అది గౌరవంగా, హుందాగా ఉంటుంది‘ అని దీపిక సమాధానమిచ్చారు.


# జక్కన్నకు బర్త్‌డే విషెష్

## మరో అద్భుతం త్వరలోనే.. మహేష్



టాలీవుడ్‌కు ప్రపంచస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన దర్శకుడు.. ఆర్ఆర్ఆర్‌తో తెలుగు చలనచిత్ర పరిశ్రమను అంతర్జాతీయంగా అందలం ఎక్కించిన దర్శక ధీరుడు రాజమౌళి. అక్టోబర్10న జక్కన్న పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. అగ్ర కథానాయకుడు మహేశ్ బాబు  ఒక స్పెషల్ ఫొటోతో విషెస్ చెప్పారు. రాజమౌళితో దిగిన ఫొటో పంచుకున్న మహేశ్.. ‘ఇండస్ట్రీలో ఉన్న ఒకేఒక్క దర్శకధీరుడు రాజమౌళికి పుట్టినరోజు శుభాకాంక్షలు. మీరు తెరకెక్కించేవన్నీ అద్భుతాలే. మీ నుంచి మరో అద్భుతం త్వరలోనే రానుంది‘ అని రాసుకొచ్చారు. అందులో మహేశ్ ఎస్ఆర్ఎంబి29 లుక్‌లో ఉండడంతో ఈ ఫొటో వైరల్ అవుతోంది. ప్రస్తుతం మహేశ్ – రాజమౌళిల కాంబినేషన్‌లో ఈ మూవీ తెరకెక్కుతోంది. భారీస్థాయిలో రానున్న ఈ ప్రాజెక్ట్‌కు 'వారణాసి' అనే టైటిల్ పరిశీలనలో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. నవంబర్ 16న దీన్ని అధికారికంగా ప్రకటించనున్నట్లు సమాచారం. ఇందులో మహేశ్ సరసన ప్రియాంకచోప్రా కథనాయికగా నటించనున్నారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. భారతీయ భాషలతో పాటు, విదేశీ భాషల్లోనూ దీనిని అనువదించనున్నారు.

# 5 కోట్ల క్లబ్‌లో కాంతారా చిత్రం



రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'కాంతార చాప్టర్ 1' భారీ అంచనాల మధ్య దసరా కానుకగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా మరో ఘనతను సొంతం చేసుకుంది. విడుదలైన 9 రోజుల్లోనే రూ.500 కోట్ల క్లబ్‌లో స్థానం సొంతం చేసుకుంది. ఇప్పటివరకూ ప్రపంచవ్యాప్తంగా సాధించిన వసూళ్లను తెలుపుతూ నిర్మాణసంస్థ తాజాగా పోస్టర్ విడుదల చేసింది. వరల్డ్ వైడ్‌గా రూ.509 కోట్లు సాధించినట్లు తెలిపింది. ఇప్పటికే పలు సినిమాల రికార్డులు తిరగరాసిన 'కాంతార 1'.. ఇప్పుడు 2025లో అత్యధిక వసూళ్లు సాధించిన రెండో సినిమాగా నిలిచింది. త్వరలోనే మొదటి స్థానంలోకి వెళ్లే అవకాశం ఉందని అభిమానులు భావిస్తున్నారు. ఈ ఏడాదిలో విడుదలైన 'ఛావా' రూ.600 కోట్లతో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల వరుసలో టాప్‌లో ఉంది. 'కాంతార 1' థియేటర్‌లలో హౌస్‌ఫుల్ బోర్డులతో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. దీంతో ఈ రికార్డును మరికొన్ని రోజుల్లోనే బీట్ చేసి టాప్‌వన్‌లో నిలిచే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సినిమా విజయం సాధించడంతో రిషబ్ వరుస ఇంటర్వ్యూలతో దీన్ని ఆదరించిన ప్రేక్షకులకు ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఇండస్ట్రీలో ఎంతోమంది టాలెంటెడ్ దర్శకులు ఉన్నారు. వారందరితో పోలిస్తే నేను చిన్న పిల్లాడిని. కానీ, వాళ్లందరూ కాంతారపై ప్రశంసలు కురిపిస్తుంటే ఆనందంగా ఉంది. ఈ విజయం నా బాధ్యతను రెట్టింపు చేసిందని చెప్పారు.

# బాహుబలికి తొలుత నెగిటివ్ టాక్




బాహుబలి విడుదలయిన వెంటనే బ్యాడ్ టాక్ రావడంతో రాజమౌళి ఆధపడ్డారు. దీన్ని ఎలా తట్టుకోవాలన్న ఆలోచనలో పడిపోయారు. అయితే క్రమంగా పాజిటివ్ టాక్ రావడంతో పాటు చిత్రం భారీ హిట్ కొట్టింది.ఎస్.ఎస్.రాజమౌళి వలం పేరు మాత్రమే కాదు.. ఇదొక బ్రాండ్. ఆయన మేకింగ్, టేకింగ్‌తో భారతీయ సినిమా, ముఖ్యంగా తెలుగు సినిమాను ప్రపంచవ్యాప్తం చేశారు. ఇన్నేళ్ల సుదీర్ఘ సినీ కెరీర్‌లో ఆయన అపజయం అంటూ చూడలేదు. కానీ, తాను తీసిన ఓ సినిమా విడుదల సందర్భంగా వచ్చిన టాక్ విని నిరాశకు గురయ్యారట. ఓ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని జక్కన్నే స్వయంగా పంచుకున్నారు. బాహుబలి: ది బిగినింగ్' విడుదలైన రోజున వచ్చిన టాక్ విని చాలా నిరాశకు గురయ్యా. అది తొలి పాన్ ఇండియా ఫిల్మ్. తెలుగుతో సహా దక్షిణాది భాషలతో పాటు, ఉత్తరాదిలోనూ విడుదల చేశాం. అమెరికా, యూఏఈ సహా ప్రపంచవ్యాప్తంగా పలు భాషల్లో తీసుకొచ్చాం. ఈ మూవీకి సంబంధించి మాకు ప్రధాన ఆదాయ వనరు తెలుగు రాష్ట్రాలే. ఇక్కడినుంచే ఎక్కువ కలెక్షన్లు వస్తాయని అనుకున్నాం. అమెరికా సహా ఇతర దేశాల్లో మూవీ బాగుందని టాక్ వినిపించింది. కానీ, తెలుగులో షో పడగానే నెగెటివ్ టాక్ బయటకు వచ్చింది. ఫిల్మ్ ఇండస్ట్రీలోనే అతిపెద్ద ఫ్లాప్ మూవీ అని ప్రచారం జరిగింది. ఆ సమయంలో నేను చాలా బాధపడ్డా. ఎందుకంటే నన్ను నమ్మి నా నిర్మాతలు ప్రసాద్ దేవినేని, శోభు యార్లగడ్డ నాతో మూడేళ్ల పాటు ప్రయాణం ప్రయాణం చేయడమే కాదు, 'బాహుబలి'పై ఎంతో ఖర్చు చేశారు. వారిని ఎలా బయటకు తీసుకురావాలో నాకు అర్థం కాలేదు. ఆ తర్వాత నెమ్మదిగా పాజిటివ్ టాక్ మొదలై, 'బాహుబలి2'పై అంచనాలను పెంచింది అని రాజమౌళి చెప్పుకొచ్చారు. తాను నిత్య విద్యార్థినని ఎప్పుడూ ఏదోఒకటి నేర్చుకుంటూనే ఉంటానని ఆ సందర్భంగా పంచుకున్నారు. హాలీవుడ్ మేకర్స్ ప్రణాళిక, నిర్వహణ, పని ప్రదేశం, పని సమయం ఇవన్నీ తనకెంతో ఇష్టమని తెలిపారు. తన జీవితంలో ముగ్గురు వ్యక్తులు ఎప్పుడూ స్ఫూర్తి నింపుతారని అన్నారు. ' ప్రస్తుతం మహేశ్‌బాబు కథానాయకుడిగా రాజమౌళి ఓ యాక్షన్ అడ్వెంచర్ మూవీ చేస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ చిత్రీకరణ దశలో ఉంది. మరోవైపు 'బాహుబలి' చిత్రాలను కలిపి 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో అక్టోబరు 31న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు.

# ఓటిటీలోకి కిష్కిందపురం

బెల్లకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'కిష్కింధపురి' కౌశిక్ పెగళ్లపాటి దర్శకత్వంలో హారర్ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందింది. సెప్టెంబర్ 12న ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. జీ5 వేదికగా అక్టోబర్ 17 నుంచి స్ట్రీమింగ్ కానుంది. దీని ఓటీటీపై కొన్ని రోజులుగా ఎన్నో తేదీలు సోషల్ మీడియాలో షేర్ అయ్యాయి. ఇప్పుడు జీ5 ఈ తేదీని అధికారికంగా ప్రకటించింది. అక్టోబర్ 17 సాయంత్రం 6 నుంచి ఈ సినిమా ఓటీటీలోకి అందుబాటులోకి రానున్నట్లు వెల్లడించింది. అలాగే అక్టోబర్ 19 సాయంత్రం జీ టీవీలో దీన్ని ప్రదర్శించనున్నట్లు తెలిపింది. రాఘవ్ (బెల్లంకొండ సాయిశ్రీనివాస్), మైథిలి (అనుపమ) ప్రేమికులు. ఆ ఇద్దరూ మరొక స్నేహితుడు (సుదర్శన్)తో కలిసి ఘోస్ట్ వాకింగ్ పేరుతో హాంటెడ్ హౌసెస్ టూర్స్‌ని నిర్వహిస్తుంటారు. థ్రిల్ కోరుకునేవాళ్లందరినీ కలిపి ఓ పాడుబడిన బంగ్లాల్లోకి తీసుకెళ్లి అక్కడ దెయ్యాలు ఉన్నాయని నమ్మిస్తూ థ్రిల్ పంచడమే ఆ టూర్ ఉద్దేశం. అలా ఓసారి 11 మందితో కలిసి కిష్కింధపురి అనే ఊరి పరిసరాల్లో ఉన్న సువర్ణమాయ అనే రేడియో స్టేషన్‌కి వెళతారు. 1989లోనే పాడుబడిన స్టేషన్ అది. సువర్ణమాయలోకి అడుగుపెట్టిన 11 మందిలో ఎవరినీ వదిలిపెట్టనని వార్నింగ్ ఇస్తుంది వేదవతి. ఆ తర్వాత అందులోని ఓ చిన్నారి టార్గెట్ అవుతుంది. అది పసిగట్టిన రాఘవ్ తన ప్రాణాల్ని అడ్డుపెట్టి దెయ్యానికి ఎదురెళతాడు. మరి ఆ చిన్నారిని రక్షించాడా? మిగిలినవాళ్ల పరిస్థితి ఏమిటి? అసలు ఆ వేదవతి ఎవరు? ఎందుకు దెయ్యంలా మారింది? సువర్ణమాయ స్టేషన్‌తో ఆమెకున్న సంబంధం ఏమిటి? అందులోకి వెళ్లిన వాళ్లని ఎందుకు చంపేస్తోంది?అన్నది చిత్ర కథ.




Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.